# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 242 | శుక్రవారం 29 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## బ్యాంకాక్, మలేషియా, కొలంబో విమానాలు పునరుద్ధరించండి



అంతర్జాతీయ విమాన సర్వీస్‌లపైనా దృష్టి పెట్టండి

ఎయిర్‌పోర్టు అధికారులకు విమానాశ్రయం సలహా కమిటీ అధ్యక్షులు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ సూచన 2లో

బ్యాగేజీ స్కానర్లు తరచూ మొరాయింపు అసంతృప్తి

ఇంటర్నేషనల్ కార్గో చేయలేమని చేతులెత్తేసిన సంస్థ

## నగరానికి చేరుకున్న మంత్రి లోకేశ్

పార్టీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ



2లో

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ మూడు రోజుల పర్యటన కోసం గురువారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో ఆయనకు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయన...వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతులు



## అర్హులందరికీ పింఛన్ అందిస్తాం

**అర్జీదారు సమస్య తెలుసుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు**

అర్హులైన దివ్యాంగులందరికీ పింఛన్ అందిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదరార్ నిర్వహించారు. తమ పింఛన్లను పునః పరిశీలన పేరుతో తొలగిస్తున్నారని పలువురు దివ్యాంగులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అనర్హులైన వైసీపీ నాయకులు తమ కుటుంబ సభ్యులకు దివ్యాంగ పింఛన్లు ఇప్పించుకున్నారని, పునఃపరిశీలనలో అటువంటి అనర్హులను మాత్రమే తొలగిస్తామని, అర్హులైన వారెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

2లో



# ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు

ఆధార్ తరహాలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వ నిర్ణయం

ప్రభుత్వ పథకాల వివరాలన్నీ ఇకపై ఒకే కార్డులో నమోదు

రైతు బజార్ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల పంపిణీని మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఆధార్ కార్డు తరహాలో ఒక ప్రత్యేక 'ఫ్యామిలీ కార్డు'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఈరోజు 'ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్' వ్యవస్థపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ప్రతి ఇంటికి ఒకే కార్డు విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

-మిగతా2లో

## ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు:




ఐదున్నరేళ్ల రైతుల ఎదురుచూపులకు తెర

హైకోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణకు మార్గం సుగమం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తెచ్చిన జీవో 112పై హైకోర్టులో కేసు

పాత చట్టం స్థానంలో కొత్తగా భూ భారతిచట్టం రావటంతో తొలిగిన అడ్డంకులు

క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం అర్హులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు

భూ భారతి సదస్సుల్లో భారీగా దరఖాస్తులు

ఉమ్మడి జిల్లాలో 1,66,784 దరఖాస్తులకు కలగనున్న మోక్షం 2లో

సాదా బైనామాలకు అడ్డంకులు తొలిగాయి. ఐదున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన 112జీవో స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావటంతో పాటు ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారంపై విధివిదానాలను హైకోర్టుకు సమర్పించింది. దీంతో హైకోర్టు తన ముందు ఉన్న పిల్‌ను కొట్టివేసింది. ప్రభుత్వం సాదా బైనామాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

## దండాలయ్యా .. ఉండ్రాలయ్యా



వినాయక చవితి పర్వదిన వేడుకలను భక్తులు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

## జనసేనకు యువతే ప్రాణం



రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే అలయన్స్ అవసరం...ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు

పొత్తులో ఉన్నా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టి పనిచేయాలి

నాయకులకు జనసేన అధినేత కె.పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం 2లో

## బాండ్లపై బండ



వేల కోట్ల టీడీఆర్ బాండ్ల స్కామ్

నత్తనడకన సాగుతున్న విచారణ

నకిలీలు, దళారులకే అప్పట్లో అత్యధిక లబ్ధి

రూ.కోట్లు జేబులో వేసుకున్న వైసీపీ నాయకులు

కూటమి రాగానే విజిలెన్స్ విచారణకు నిర?యం

'దొంగలు దొరికినా' ఇంతవరకు చర్యల్లేవు!

ఒక్క తిరుపతిలోనే రూ.4 వేల కోట్ల కుంభకోణం!

కాకినాడ, తణుకులోనూ భారీగా అక్రమాలు

గుంటూరులో బాధిత రైతుల గగ్గోలు

మంత్రి నారాయణ ప్రకటనతో మళ్లీ తెరపైకి వివాదం 2లో

వైసీపీ హయాంలో పలు వివాదాలు.. చిత్రవిచిత్ర నిర?యాలకు కేంద్రంగా నిలిచిన టీడీఆర్ బాండ్ల స్కామ్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్కామ్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది

# ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులకు గుడ్ న్యూస్



రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలను విడుదల చేసిన కూటమి ప్రభుత్వం 2లో

43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి

గత ప్రభుత్వ బకాయిలు కూడా చెల్లించిన కూటమి సర్కార్

## భారీ వర్షం.. అతలాకుతలం



జిల్లా కేంద్రంలో ఉప్పొంగి ప్రవహిస్తున్న రాళ్లవాగు

- ఉప్పొంగిన వాగులు, వంకలు
- ఎల్లంపల్లి వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి
- జిల్లా కేంద్రంలో ఉప్పొంగి ప్రవహించిన రాళ్లవాగు 2లో



# థర్డ్ డిగ్రీ..!

నిందితులను చితకబాదుతున్న పోలీసులు

తాళలేక ఆత్మహత్యలకు యత్నిస్తున్న బాధితులు

కట్టుతప్పుతున్న ఖాకీల ట్రీట్‌మెంట్

జరుగుతున్న ఘటనలే ఉదాహరణ

కొందరు పోలీసులు థర్డ్ డిగ్రీ పేరుతో చితకబాదుతుండటంతో నిందితులు కొందరు ఆత్మహత్యలకు యత్నిస్తున్నారు. పోలీసస్టేషన్లలో లాఠీ దెబ్బలు తినడం కంటే చావడమే మేలు అన్నట్లుగా కత్తులతో కుత్తుకలు, చేతులు స్టేషన పరిసరాల్లోనే కోసుకునే పరిస్థితికి వస్తున్నారు. మూడు రోజులు కిందట కంబదూరు మండలంలో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం

-మిగతా2లో

# ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు...

ఈ కొత్త ఫ్యామిలీ కార్డులో ఆ కుటుంబం పొందుతున్న ప్రభుత్వ పథకాలతో పాటు అన్ని రకాల వివరాలను నమోదు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అప్‌డేట్ చేస్తూ, పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబ అవసరాలను నేరుగా తెలుసుకోవాలని, ప్రభుత్వ సహాయం అవసరమైన వారికి తక్షణమే లబ్ధి చేకూరేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అలాంటి వాటిని నివారించేందుకు, అందరికీ ప్రయోజనం కలిగేలా పథకాలను రూపొందించే అంశాన్ని పరిశీలిద్దాం" అని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే ఒక నూతన జనాభా విధానాన్ని (పాపులేషన్ పాలసీ) కూడా తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర?యం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నుంచే క్వింటాకు రూ.1,200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై ఈ సందర్భంగా చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాల అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా... మహారాష్ట్రలో ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1,200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకు కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు, ద్రవ్యోల్బణం పెరగకుండా ఉండేందుకు ఈ చర్యలు ఉపకరిస్తాయి" అని సీఎం అన్నారు.

# జనసేనకు యువతే ప్రాణం

భవిష్యత్తు జనసేనదేనని, పార్టీకి యువతే ప్రాణమని, వారిని నాయకులు కలుపుకొని వెళ్లాలని అధినేత పవన్ కల్యాణ్ లెజిస్లేటివ్ మీటింగ్‌లో సూచించారు. బీచ్‌రోడ్డులోని బీచ్ వ్యూ హోటల్‌లో ఆయన గురువారం పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకూ జనసేన పార్టీని ముందుకు నడిపిస్తానని స్పష్టంచేశారు. పార్టీని తాను నడపలేనని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానాలు చేశారని, ఇప్పుడు వారే పార్టీ సాధించిన విజయాలు చూసి అభిప్రాయాలు మార్చుకుంటున్నారన్నారు. మూడు పార్టీలు కలసి పనిచేసినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తాయని, వాటిని సమయానుకూలంగా అధిగమించాలని సూచించారు. ఈ రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే అలయన్స్ అవసరమని, ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు కాబట్టి అంతా కలిసిముందుకు సాగాల్సి ఉందన్నారు. అలయన్స్‌లో ఉన్నా పార్టీని ఎలా బలోపేతం చేయాలనే దానిపై అంతా దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఈ సమావేశంతో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్‌బాబు, సుందరపు విజయకుమార్, లోకం మాధవి, బొలిశెట్టి శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు బాలశౌరి, ఎమ్మెల్సీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**దేశ సౌభాగ్యం కోసమే జనసేన** దేశ సౌభాగ్యం కోసమే జనసేన ఆవిర్భవించిందని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రకటించారు. 'సేనతో..సేనాని' పేరిట జనసేన విశాఖ పట్నంలో నిర్వహిస్తున్న సమావేశాలు గురువారం ప్రారంభ మయ్యాయి. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ గురువారం విశాఖపట్నం వచ్చి బీచ్‌రోడ్డులోని బే వ్యూ హోటల్‌లో లెజిస్లేచర్ సమావేశం నిర్వహించారు. అందులో చర్చించిన విషయాలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లు సాయంత్రం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ, స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ జరుగుతున్నదంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తున్నదని, అదంతా అవాస్తవమన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలో ఉన్నంత వరకు అది సాధ్యం కాదన్నారు. స్టీల్ ప్లాంటుపై తొలుత స్పందించింది పవన్‌కల్యాణేనని, ఆయన ఢిల్లీ వెళ్లి అమిత్‌షాతో మాట్లాడి ప్రైవేటీకరణ ఆపించా రన్నారు. ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి స్టీల్‌ప్లాంటుకు రూ.14 వేల కోట్ల ఆర్థిక సాయం ఇప్పించారన్నారు. వైసీపీలా తాము స్టీల్ ప్లాంటు భూముల కోసం ములాఖత్ కాలేదన్నారు. ఆ ప్లాంటు కోసం కేప్టివ్ మైన్స్‌తో పాటు ప్రత్యేకమైన పైపులైన్ కూడా పవన్‌కల్యాణ్ డిమాండ్ చేశారన్నారు. పవన్ కల్యాణ్ పార్టీని పదిహేనేళ్లుగా నడుపుతున్నారని, ఆయన నమ్మిన సిద్ధాం తాలకు కట్టుబడి అంతా ఆయన వెనుక నడుస్తున్నామన్నారు. రిజిస్టర్ పార్టీ నుంచి రికగ్నిషన్ పొందిన పార్టీగా జనసేన మారిందన్నారు. ఒక సీటు కూడా లేని పార్టీ పోటీ చేసిన 21 స్థానాల్లో ప్రతి సీటును గెలుచుకొని 100 శాతం స్ట్రైక్ రేటు సాధించిం దన్నారు. ఒకానొక సమయంలో పార్టీని విలీనం చేయాలని చాలామంది ఆయన్ను కోరారని, కానీ ఆయన ఆ దిశగా ఏనాడూ ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రం విడి పోయిన తరువాత నిలదొక్కుకోలేకపోతున్నదని బాధ పడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కల్యాణ్ కూటమికి మద్దతు ఇచ్చారన్నారు. అది నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గతంలో పవన్ కల్యాణ్ విశాఖపట్నం వస్తే వైసీపీ పార్టీ నాయకులు అనేక అడ్డంకులు సృష్టించారని, నోవాటె ల్‌లో నుంచి బయటకు రాకుండా ఆంక్షలు పెట్టారన్నారు. అదే విశాఖపట్నంలో ఇప్పుడు పార్టీ సమావేశాలు నిర్వహి స్తున్నామని, ఇక్కడ మీటింగ్ పెట్టిన ప్రతిసారి రాష్ట్రానికి మేలు జరుగుతున్నదని సుందరపు పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి దిశ, దశ సూచించేలా ఈ సమావేశాలు ఉంటాయన్నారు.

# సాదా బైనామాలకు రైట్ రైట్..

పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2020 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,66,784దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లోనూ భారీగా సైదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్‌తో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగుతుందనే ఆనందంలో అన్నదాతలు ఉన్నారు.

**కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు** రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది సాదాబైనామాలు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్య పరిష్కరించేందుకు 2016లో జీవో నెం.153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2వ తేదీకి ముందుగా సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్ధత కల్పించాలని నిర?యించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో నెంబరు 112ను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసిన సాదాబైనామాల ప్రక్రియ ముందుకు సాగలేదు. సాదాబైనామాల సమస్య పరిష్కారం కాకుండానే 29 అక్టోబరు 2020లో జీవో నెంబరు 112ద్వారా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల చట్టాన్ని తెచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ నిర్మల్‌కు చెందిన షిండే దేవిదాస్ హైకోర్టులో పిల్ దాఖాలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు జీవో అమలును నిలిపివేస్తూ 2020 నవంబరు 11న మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం సాదాబైనామాలకు చట్టబద్ధత కల్పిస్తుందనే ఆశతో అప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,377 రెవెన్యూ గ్రామాల నుంచి 1,66,784మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో వరంగల్ జిల్లాలో 26,630 పెండింగ్ సాదాబైనామాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో 27,057 దరఖాస్తులు, జనగామ జిల్లాలో 10,350 దరఖాస్తులు, మహబూబాబాద్ జిల్లాలో 31,250 దరఖాస్తులు, ములుగు జిల్లాలో 20,150 దరఖాస్తులు, భూపాలపల్లి జిల్లాలో 51,347 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటితో పాటు ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో కూడా భారీగా సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి.

**భూ భారతితో లైన్ క్లియర్** రైతాంగం భూ హక్కుల కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావటం లేదు. 2020లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు భూ హక్కులను కల్పించే పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971ని రద్దు చేసి కొత్తగా పాసుపుస్తకాల చట్టం-2020 ధరణిని తీసుకవచ్చింది. అయితే కొత్త చట్టం ద్వారా రైతు సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిన దాఖాలాలు లేవు. దీంతో సాదాబైనామాలతో పాటు అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ధరణిలో ఏలాంటి మార్గాలను చూపించలేదు. దీంతో పాటు గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయటంతో రైతుల కష్టాలు మరింతా పెరిగాయి. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒక్కటి సాదాబైనామా. గతంలో చాలమంది రైతులు తెల్లకాగితాలపై, రెవెన్యూ స్టాంపు పేపర్లుపై భూములు క్రయవిక్రయాలు చేశారు. ఇవీ అధికారికం కాకపోవటంతో వీటికి రిజిస్ట్రేషన్లు జరగలేదు. ఫలితంగా బ్యాంకుల్లో వీరికి రుణాలు కూడా అందటం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యల పరిష్కారంపై ఫోకస్ చేసింది. ప్రధానంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సదస్సుల్లో అత్యధికంగా సాదాబైనామాలపైనే దరఖాస్తులు వచ్చాయి. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరోసారి భూభారతి సదస్సులో దరఖాస్తులు చేశారు. దీంతో ప్రభుత్వం హైకోర్టును అశ్రయించి, సాదాబైనామాలపై మధ్యంతర స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరింది. దీంతో గత ప్రభుత్వం తీసుకవచ్చిన 112జీవో స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం తీసుకవచ్చిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు కోర్టు విచారణ అనంతరం సాదాబైనామాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**క్షేత్రస్థాయిలో పరిశీలన తరవాతే..** కుప్పలు, తెప్పలుగా సాదాబైనామాల దరఖాస్తులు వస్తుండటంతో ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర?యించింది. 12ఏళ్ల పాటు భూమి స్వాధీనంలో ఉండి, ప్రభుత్వం నిర్ధేశించినట్టుగా రాతపూర్వకంగా ఒప్పందం ఉంటే సాదా బైనామాలు చెల్లుతాయని ప్రభుత్వం ఇటీవల కోర్టుకు విన్నవించింది. దీంతో పాటు గతంలో సాదా బైనామాల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 1,66,784 దరఖాస్తుల్లో ఎన్ని అర్హతలను కలిగి ఉన్నాయో కూడా అధికారులు గుర్తించనున్నారు.

రైతుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో వివరాలను అంటించి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అన్ని రకాల పరిశీలన తరువాతే అర్హులను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# బాండ్లపై బండ

శాఖాపరమైన విచారణను జరిపించాలని ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అప్పట్లో రూ.వందల కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లు జారీ అయ్యాయి. వీటి లబ్ధిదారుల్లో నకిలీలు, దళారులే అత్యధికమని కూటమి ప్రభుత్వం గుర్తించింది. అయితే, అక్రమాలను నిగ్గుతేల్చేపనిని విజిలెన్స్ ఆశించినంత వేగంగా చేపట్టడం లేదనే అభిప్రాయం ఉంది. మరోవైపు, ఇద్దరు మంత్రులు టీడీఆర్ బాండ్లపై భిన్నంగా చేసిన ప్రకటనలు ఈ వ్యవహారాన్ని మరోసారి చర్చనీయాంశంగా మార్చింది. టీడీఆర్ బాండ్ల (ట్రాన్స్‌ఫరబుల్ డెవల్‌పమెంట్ రైట్స్) అవకతవకలపై విచారణ లోతుగా జరుగుతోందని తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలపగా, టీడీఆర్‌కు సంబంధించి తిరుపతిలో పెద్దగా అవినీతి జరగలేదని పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. టీడీఆర్ బాండ్లను ఈ శాఖే జారీచేస్తుంది. అయితే, నారాయణ వ్యాఖ్యలను అవకాశంగా తీసుకుని ఐఏఎస్ శ్రీలక్ష్మిపై తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాల్లోనూ అప్పట్లో భారీగా బాండ్ల దోపిడీ కొనసాగింది. గుంటూరు శివార్లలో రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణను వైసీపీ హయాంలో చేపట్టారు. కానీ, ఈ భూములకు కమర్షియల్‌కు సంబంధించిన డోర్ నంబర్ వేసి ఆస్తి రేట్లు పెంచేసి.. టీడీఆర్ బాండ్లను అధికారులు జారీచేశారు. వాటిని పొందినవారినుంచి ఆ తర్వాత భారీగా కమీషన్లు పుచ్చుకున్నారు. రోడ్లు భవనాల శాఖ విశ్రాంత ఇంజనీర్‌ను మధ్యవర్తిగా పెట్టుకుని అధికారులు, నేతలు ఈ తతంగం నడిపించారు. సుమారు రూ.100 కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. విషయం బయటకుపొక్కడంతో అప్పట్లోనే ఈ ప్రక్రియను నిలిపివేశారు. అప్పటికే డబ్బులు ఇచ్చుకున్న నిజమైన లబ్ధిదారులు మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మునిసిపాలిటీ పరిధిలో 28 ఎకరాలు పురపాలక శాఖ సేకరించేలా అప్పట్లో అధికారులపై వైసీపీ నేతలు ఒత్తిడి తెచ్చారు. అందుకోసం రూ.900 కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లు జారీ చేయించారు. ఈ భూమికి గజాల లెక్కన బాండ్లు జారీ చేయగా, ఆయా భూముల యజమానులకు బదులు మధ్యదళారులు ఈ లబ్ధిని పొందారు. ఈ వ్యవహారంలో అప్పటి జిల్లా మంత్రికి రూ.కోట్ల ముడుపులు ముట్టినట్టు ఆరోపణలు వచ్చాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా అప్పట్లో టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. అయితే, ఈ ప్రక్రియలో రూ.కోట్లలో అవినీతి చోటుచేసుకున్నదని ఆనాడే ఆరోపణలు వచ్చాయి. కాకినాడ కార్పొరేషన్‌లో గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన రూ.411కోట్ల విలువైన టీడీఆర్ బాండ్ల గుట్టు రట్టయినా చర్యలు లేవు. పరిశ్రమల అవసరాల కోసం కాకినాడ సమీపంలోని దుమ్ములపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించాలని ట్రాన్స్‌కో నిర?యించింది. దీనికి అవసరమయ్యే స్థలం చాలా తక్కువ. పైగా ఈ స్థలాన్ని ట్రాన్స్‌కో స్వయంగా సమ కూర్చుకోవాలి. కానీ, కార్పొరేషన్‌ను తెరపైకి తెచ్చి ఓ ప్రైవేటు వ్యక్తి నుంచి నాలుగున్నర ఎకరాలు కొనిపించారు.

## ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులకు గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాం నుంచి పెండింగ్‌లో ఉన్న క్రీడా ప్రోత్సాహకాలను విడుదల చేసింది. రాష్ట్రానికి చెందిన 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు రూ.4.9 కోట్ల నగదు ప్రోత్సాహకాలను విడుదల చేసినట్టు అధికారికంగా ప్రకటించింది. చాలాకాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు విడుదల కావడంతో క్రీడాకారులకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ నిర?యంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ చర్య నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు ఈ వార్తతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి రవినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ మద్దతుతో క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## బ్యాంకాక్, మలేషియా, కొలంబో విమానాలు పునరుద్ధరించండి

విమానాశ్రయంలో ఇన్‌లైన్ బ్యాగేజీ చెకింగ్ ఆరు నెలలైనా ప్రారంభం కాకపోవడం, లగేజీని చెక్ చేసే స్కానర్లలో రెండూ తరచూ మొరాయించడం, ఇంకా మౌలిక వసతుల లోపాలపై విమానాశ్రయం సలహా కమిటీ అధ్యక్షులు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇన్‌చార్జి డైరెక్టర్ పురుషోత్తం, ప్రభుత్వ విప్ గణబాబు, నేవీ అధికారులు, సలహా కమిటీ సభ్యులతో ఆయన విమానాశ్రయంలో గురువారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాది నుంచి అంతర్జాతీయ కార్గో ప్రారంభించాలని సూచిస్తున్నా, ఎందుకు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు. ఇక్కడి నుంచి వెళ్లే సరకును అంచనా వేయగా అంత పొటెన్షియాలిటీ లేదని తేలిందని ఏజెన్సీ ప్రతినిధి చెప్పారు. ప్రయాణికుల బ్యాగేజీలను స్కాన్ చేసే ఎక్స్‌రే యంత్రాలు నాలుగు ఉండగా వాటిలో రెండు నిత్యం మొరాయిస్తున్నాయని పలువురు ఆరోపించగా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని విమానాశ్రయం అధికారులు హామీ ఇచ్చారు. గోవా, పుణేలకు 85 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్న విమానాలను ఆపేశారని, వాటిని ఎప్పుడు పునరుద్ధరిస్తారని ఎంపీ ప్రశ్నించగా...ప్రయత్నాలు చేస్తున్నామని అధికారులు సమాధానమిచ్చారు. ప్రయాణికులకు తక్కువ ధరకు ఆహార పదార్థాలు అందించడానికి ఉడాన్ యాత్రీ కేఫ్‌ను విశాఖ ఎయిర్‌పోర్టులో కూడా ప్రారంభించాలని ఎంపీ సూచించారు. నేరుగా విదేశాలకు వెళ్లే అంతర్జాతీయ విమానాలపై దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకాక్, మలేషియా, కొలంబో విమానాలను పునరుద్ధరించాలన్నారు. వాష్ రూమ్‌ల నిర్వహణ సరిగ్గా ఉండడం లేదని తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదనపు స్లాట్లు కేటాయించాలని నేవీ అధికారులను కోరగా, పైలట్లకు శిక్షణ ఇస్తున్నామని, ప్రస్తుతం కేటాయించలేమని స్పష్టంచేశారు.

**శ్రీవాణి-తిరుపతి విమానంపై చర్చ** విశాఖ నుంచి తిరుపతి వెళ్లే విమాన ప్రయాణికులకు శ్రీవాణి టికెట్లు లభించడం లేదని ఇటీవల 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనంపై సమావేశంలో చర్చ జరిగింది. కమిటీ సభ్యులు ఒ.నరేశ్‌కుమార్ మాట్లాడుతూ, ఉదయం 8 గంటలకల్లా తిరుపతికి విమానం వెళ్లేలా సమయాలు మార్చాలని కోరారు. దీనిపై ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, అటు నుంచి విమానాన్ని మధ్యాహ్నం కాకుండా సాయంత్రం వీలైనంత ఆలస్యంగా నడపాలని సూచించారు.

## నగరానికి చేరుకున్న మంత్రి లోకేశ్

స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలతో పొటోలు దిగారు. పార్టీ కార్యాలయ ఆవరణలో నిలిపివుంచిన బస్సులో బస చేసిన లోకేశ్‌ను ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష?బాబు, పి.గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవరావు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ తదితర నాయకులు కలిశారు.

**నేడు కార్యక్రమాలకు హాజరుకానున్న లోకేశ్** మంత్రి లోకేశ్ శుక్రవారం ఉదయం 11 గంటలకు పీఎం పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్‌లో అర్థ సమృద్ధి ఐసీఏఐ నేషనల్ కానారేన్స్‌కు హాజరవుతారు. అక్కడ నుంచి 11.30 గంటలకు చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించి, విద్యార్థులతో మాట్లాడతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు చంద్రంపాలెం పాఠశాల నుంచి బయలుదేరి రుషికొండలోని రాడిసిన్ బ్లూ హోటల్‌కు చేరుకుని ఏఐ ల్యాబ్స్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు నోవాటెల్ హోటల్‌కు వెళ్లి ఏరోస్పేస్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌పై సీఐఐ నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరవుతారు. సాయంత్రం నాలుగు నుంచి 5.30 గంటల వరకు ఏయూ కన్వెన్షన్ హాలులో జరిగే జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం ఆరు నుంచి 7.30 గంటల వరకు రాడిసిన్ బ్లూ హోటల్‌లో భారత మహిళా క్రికెట్ జట్టుతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకుని రాత్రికి బస చేస్తారు.

## థర్డ్ డిగ్రీ..!

అయితే ప్రకాష్ తల్లి స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గర అంగడిపెట్టుకుని కరా?టక నుంచి మద్యం తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉంది. ఈ క్రమంలో పోలీసులు సుమారు 20 నుంచి 28 వరకూ టెట్రా ప్యాకెట్లు దొరికాయని, తల్లి స్థానంలో ప్రకాషను మూడు రోజుల కిందట స్టేషనకు తీసుకెళ్లారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఉంచుకున్నారు. ఈక్రమంలోనే థర్డ్ డిగ్రీ పేరుతో బాగానే కోటింగ్ ఇచ్చారట. రాత్రి 10 గంటలకు వదిలేసి, ఉదయం రావాలని హెచ్చరించినట్లు తెలిసింది. కేసు లేకుండా చేయాలంటే డబ్బులు ఇవ్వాలని లేదా 4 కేసుల మద్యం తెచ్చివ్వాలంటూ హెచ్చరించినట్లు సమాచారం. 'మీరు అడిగింది మేం చేయలేం సార్' అంటూ ఆయన పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. దీంతో చిర్రెత్తుకొచ్చిన పోలీసులు 'ఏయ్ గంజాయి కేసు పెట్టి, లోపల వేసి 4 నెలలు రిమాండ్‌కు పంపుతాం' అంటూ బెదిరించారట. దీంతో అప్పటికే దెబ్బలతో ఒళ్లు హూనం కావడం, గంజాయి కేసు, రిమాండ్ అనే సరికి తీవ్ర ఆందోళన చెందిన ప్రకాష్ కూరగాయలు కోసే చాకుతో స్టేషన వద్దే తన ఎడమ చెయ్యి కోసుకున్నాడు. దీంతో పోలీసుల్లో టెన్షన మొదలైంది. ప్రకాషను వైద్యం కోసం దగ్గర్లో ఉన్న కళ్యాణదుర్గం పట్టణంలో కాకుండా హుటాహుటిన అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచారు.

**తాడిపత్రిలోనూ ఇదే సీన** సుమారు నెల కిందట తాడిపత్రి పోలీసులు ఓ కేసుకు సంబంధించి ఇద్దరు వైసీపీ కార్యకర్తలను స్టేషనకు పిలిచినట్లు సమాచారం. ఓ కేసు విషయంలో చితకొట్టారు. ఆ థర్డ్ డిగ్రీ దెబ్బలకు ఆ ఇద్దరు భీతిల్లిపోయారు. మళ్లీ కొన్ని రోజులకు ఆ ఇద్దరినీ స్టేషనకు పిలిచారు. అప్పటికే పోలీసుల లాఠీ దెబ్బలకు ఉక్కిరిబిక్కిరైన వాళ్లను అనంతపురం తీసుకెళ్తారని తెలిసింది. దీంతో ఆ ఇద్దరిలో ఒక నిందితుడు ఇక వేధింపులు భరించడం తన వల్ల కాదంటూ తన వద్ద ఉన్న చాకుతో గొంతు కొసుకున్నట్లు సమాచారం. దీంతో తాడిపత్రి పోలీసులు హుటాహుటిని బాధితుడిని అనంతపురం తీసుకొచ్చి రహస్యంగా వైద్య చికిత్సలు అందించినట్లు తెలిసింది. విచారణ పేరుతో స్టేషనకు తీసుకువచ్చి ఇలా పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. థర్డ్ డిగ్రీ అధికారం ఏ డిగ్రీ ఇచ్చిందని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు. మరి థర్డ్ డిగ్రీ పోలీసులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో..?

## భారీ వర్షం.. అతలాకుతలం

జిల్లాలో బు?ధవారం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలమైంది. భారీ వర్షానికి తోడు ఎగువున కురుస్తున్న వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు గరిష్ట మట్టం 148 మీటర్లకుగాను 146.58 మీటర్లకు నీరు చేరింది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలకుగాను 16.336 టీఎంసీలకు నీరు చేరింది. నిర్మల్ జిల్లాలోని కడెం రిజర్వాయర్ ఆరు గేట్లు ఎత్తినీటిని విడుదల చేస్తుండటంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు చేరడంతో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు 40 గేట్లు ఎత్తి 8,28,520 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. దీంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. జిల్లా కేంద్రంలోని పుష్కరఘాట్ మునిగి వరద సమీపంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్దకు చేరింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అందులో చికిత్స పొందుతున్న బాలింతలు, గర్భిణులను ఆర్టీసీ బస్సులు, ఆంబులెన్స్‌ల్లో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. గోదావరి నిండుగా ఉధృతంగా ప్రవహించడంతో జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు ఉప్పొంగి, సమీపంలోని ఎన్టీఆర్ కాలనీ, రాంనగర్, ఎల్ఐసీ కాలనీ, ఆదిత్య ఎన్‌క్లేవ్ సమీపంలోని ఇళ్లలోకి చేరింది. దీంతో ముందస్తు చర్యలు చేపట్టిన కలెక్టర్ కుమార్ దీపక్ నేతృత్వంలో తహసీల్దార్ రఫతుల్లాఖాన్, ఇతర అధికారులు ప్రజలను స్థానికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. కలెక్టర్ జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.

# కొలువైన గణనాథులు

## మార్పుకు పోలీసుల నాంది

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28:** వినాయక చవితి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధి లోని అన్ని గ్రామాలలో గణనాథులు కొలువయ్యారు. బండి ఆత్మకూరులోని మఠంపేటలో రావి చెట్టు గణేష్ యూత్ వారు శాస్త్రోక్త యుక్తంగా పూజలు నిర్వహించి గణనాథుని కొలువులో ఉంచారు. నిర్వాహకులైన విష?, జగన్, శంకర్, మనోజ్, సునీల్, సుదర్శన్, శివ, జైలాన్, శీను, రమేష్, వెంకటేష్, శివశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొని గణపతి బొప్పా మోరియా అంటూ నినదిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి శాఖలో సర్వోన్నత దేవుడుగా పిలువబడే వినాయకుడు హిందూ మతంలో అనేక దేవతామూర్తులలో దాదాపు అన్ని సాంప్రదాయాలలోనూ అన్ని ప్రాంతాలలోనూ బహుళంగా అర్చింపబడే దేవుడు వినాయకుడు. భారతీయులకు అతి ముఖ్యమైన పండుగలో ఇదే ప్రత్యేకమైన పండుగ. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడు పుట్టినరోజునే వినాయక చవితి గా జరుపుకుంటారు. భాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో అస్రా నక్షత్రం రోజున చవితి ఉత్సవాలను ప్రారంభించుకున్నారు. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు ప్రార్థనలు వేద శ్లోకాలు జరుపుకుంటారు. ప్రత్యేకంగా వినాయకుడు అడ్డంకులను తొలగించేవాడని విఘ్నాలను తొలగించేవాడు కాబట్టి విఘ్నేశ్వరుడుగా ప్రసిద్ధి చెందాడని భక్తులు విశ్వసిస్తూ ఉంటారు. మూడు రోజుల కార్యక్రమం అనంతరం వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు.

**మార్పుకు నాంది పలుకుతున్న పోలీసులు** గణేష్ నిమజ్జన ఉత్సవాలకు సంబంధించి ఈ ఏడాది పోలీసులు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు. నిమజ్జన కార్యక్రమం అంటేనే డిజేల సౌండ్లు డప్పులతో వీధులు హోరుమంటుంటాయి. ఈ డీజేల సవ్వలతో హృద్రోగులు, పసి పిల్లలు సైతం ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి చర్యల కారణంగా నిమజ్జన కార్యక్రమంలో మందుబాబుల అల్లర్లతో నిమజ్జన కార్యక్రమం ఆలస్యం అవుతుంది అన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది జరిగే గణేష్ నిమజ్జన ఉత్సవాలలో మార్పులు తీసుకొని రావాలని పోలీస్ శాఖ భావించింది. అనుకున్నదే తడవుగా ఆయా ప్రాంతాలలోని డీజే నిర్వాహకులను పోలీస్ స్టేషనులకు రప్పించి నిమజ్జన కార్యక్రమంలో డీజే లకు ఎలాంటి అనుమతులు ఉండవని సుతి మెత్తగా హెచ్చరించారు. బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ ఇదే రీతిలో నిర్వాహకులను రప్పించి డీజేలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమాలు సాధ్యమైన త్వరగా ముగించాలని నిర్వాహకులు కూడా పోలీసులు హెచ్చరించారు. బండి ఆత్మకూరులో కుందూ నది ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంవల్ల నిమజ్జన కార్యక్రమానికి కూడా పోలీసులు షరతులు విధించారు. స్టేషన్ సెంటర్ ప్రాంతంలోనే విగ్రహాలను నిలిపివేసి పసిపిల్లలు ముందుకు వెళ్లకుండా నివారించే విధంగా చర్యలు చేపట్టనున్నారు. డీజే లకు అనుమతి ఇవ్వక పోవడం వల్ల నిమజ్జన కార్యక్రమం త్వరగా ముగిసే అవకాశం ఉంటుంది. మొట్టమొదటిసారిగా నిమజ్జన కార్యక్రమాలకు షరతులు విధిస్తూ పోలీసులు నాంది పలికి మార్పు వచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నారు.



## పందిపాడు ఇందిరమ్మ కాలనీలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండలం స్థానిక పందిపాడులోని ఇందిరమ్మ కాలనీలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ గోడల ఆంజనేయ స్వామి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, రాము, నాగేంద్రుడు, నాగరాజు, అన్వర్ భాష, మౌలాలి, షేక్షావలి, లతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు ఉదయం నుంచి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు విశేష కృషి చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కర్నూలు జిల్లా దేవనకొండ కు చెందిన మాల వెంకటేశ్వర్లు ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికత్స పొందాడు... అనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజుని సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా రూ 1,23,919 మంజూరు అయ్యాయి..ఈ మేరకు ఎంపీ తన కార్యాలయంలో బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు...ఈ సందర్భంగా లబ్దిదారుడు సీఎం చంద్రబాబు కి మరియు ఎంపీ నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపాడు...

## నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాదారులపై పీడీ యాక్ట్ ను నమోదు చేయాలి. సిపిఐ .

### నకలిల వల్ల నంద్యాల ను కాపాడండి .




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా కేంద్రంలో రోజురోజుకు భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని అమాయకులపై బెదిరింపులు దాడులు నిర్వహిస్తూ భయం భ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిపై జిల్లా పోలీస్ అధికారులు పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని. నకిలీల వల్ల నంద్యాల ను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పడి నప్పటి నుండి నంద్యాల పట్టణంలో భూకబ్జాదారులు అక్రమంగా నకిలీ పత్రాలను సృష్టించి తప్పుడురిజిస్టర్ లతో భూములను కబ్జా చేసి అసలైన వారసులు వస్తే వారిపై భౌతికంగా దాడులు నిర్వహిస్తున్నారని అందుకు ఉదాహరణ పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త గెలిపి రామకృష? పై దాడి సంఘటన ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ నాయకుడుగా చలామణి అవుతూ అధికార పార్టీ ముసుగులో భూకబ్జాలు రౌడీయిజాలు ఎక్కువ కావడం పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తి నట్లు ఉండడం వలన దాన్ని అలుసుగా తీసుకొని భూకబ్జాదారులు పెట్రేగి పోతున్నారని అటువంటి వారిపై పిడి ఆక్ట్ నమోదు చేసి కఠిన శిక్షలు ద్వారా వారికి భయం ఏర్పడుతుందని వెంటనే ఇటువంటి వారిపై జిల్లా పోలీస్ యంత్రాంగం చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## గెలివి రామకృష్ణ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి .సిపిఎం డిమాండ్.





**పల్లె వెలుగు నంద్యాల.** గత మూడు రోజుల క్రితం గెలివి ఇండస్ట్రీస్ అధినేత రామకృష? సొంత స్థలాన్ని ఆక్రమించుకునేందుకు వెళ్లి మళ్లీ అతని పైనే దాడి చేయించిన టీడీపీ నాయకులు ఉరుకుంద, అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోట మద్దులు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు, కే మహమ్మద్ గౌస్ లు డిమాండ్ చేశారు స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల నుండి రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని అందించి ప్రపంచం లోనే మంచి ఘనత ఉందని, అంతేకాకుండా నంద్యాలలో వివిధ ముస్లిం, బలిజ, ఆర్య వైశ్య కులాల వారు మెజార్టీగా ఉన్న ఎవరి కుటుంబ అభివృద్ధి వారు చూసుకుంటూ ఇతరుల జోలికి వెళ్లకుండా ఉన్నారని, చాలా ప్రశాంతమైన వాతావరణం నంద్యాలకు ఉందని, అటువంటి వాతావరణంలో నంద్యాల జిల్లా ఏర్పాటైన నుండి ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయో వాటిని ఆక్రమించుకునేందుకు దొంగ పట్టాలు సృష్టించి, ఎవరి దగ్గర పాత ఆస్తులు ఉన్నాయో వారిని టార్గెట్ గా ఎంచుకొని వారిపై దాడులకు పాల్పడడం అనవాయితి గా మారిందని అన్నారు . గత మూడు నెలలుగా ఆర్యవైశ్యులపై దాడులు ఎక్కువయ్యాయని, వీటిని అరికట్టడంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు అధికారులు విఫలం చెందారని తెలిపారు . ఇప్పటికైనా అటువంటి వారిపై నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారంలో ఉన్న మంత్రి ఫరూక్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తో సమీక్ష చేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి భద్రతలు కాపాడి నంద్యాలను ప్రశాంత వాతావరణం లో ఉంచేలా చూడాలని కోరారు. ఆర్యవైశ్యులకు, ఇతరులకు ఏ అన్యాయం జరిగినా, దాడులు జరిగిన సిపిఎం పార్టీ అండగా ఉండి వాళ్ళు చేసే పోరాటాలకు మద్దతుగా నిలబడి రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.

## వినాయక చవితి పండుగసందర్భంగా దర్శించుకున్న,,, బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజ్



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 28** నందవరం లో నాగలదిన్నె లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను దర్శించుకున్న దేశాయ్ బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ నందవరం గ్రామంలో చాకలిగేరి, పేట చాకలిగేరి, బస్టాండు ప్రక్కన, రమస్వామి గుడి, బీరప్ప గుడి, బీసీ కాలనీ మరియు కుమ్మరివీధిలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను దర్శించుకుని పూజలు చేసారు అనంతరం నిర్వహకులు గురురాజ్ దేశాయ్ కి శాలువ పూలమలతో సత్కరించారు. నగలదిన్నెలో నిర్వహకులు గురురాజ్ దేశాయ్ ని డ్రమ్స్ మరియు టపాసులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందరగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ ప్రజలందరికి విగ్నేశ్వరుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించి అనుకొన్న పనులకు విఘ్నం కలగకుండా అన్నిరంగాలలో ప్రజలకు విజయం చేకూర్చాలని ప్రార్తించారు. ఈ కార్యక్రంలో మాజీ సర్పంచు రామన్న గౌడు , నాగలదిన్నె దస్తగిరి, ఉదయ, బిజెపి నాయకులు భీమేష్, వినయ్, బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటి నాయకుడు బైలుప్పల సుభాన్ , అబ్దుల్, దండు వీరేశ, తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, చాకలి ఉరుకుందు, మినల్లా, గని, కాసిం కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ భారానికి వ్యతిరేకంగా వామపక్షాలు ప్రతిజ్ఞ...

**- పెద్దకడుబూరులో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీ నాయకులు నిరసన...**

**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి - విద్యుత్ ప్రతిజ్ఞ లో వామపక్షలు వెల్లడి.**




**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఆగస్టు 28 :-** 2000 సంవత్సరం ఆగస్టు 28 న విద్యుత్ చార్జిల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా వహీద్ చౌక్ బషీర్ బాగ్ వద్ద పోలీసుల కాల్పుల్లో అసువులు బాసిన అమరుల 25వ వర్ధంతి సందర్భంగా అమరవీరులకు నివాళిలు అర్పిస్తూ వామపక్ష పార్టీ నేతలు ప్రతిజ్ఞ చేశారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వామపక్ష పార్టీ నాయకులు ఏఐటీయూసీ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, సిపిఐ సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, రైతు సంఘం నాయకులు పరమేష్, సీఐటీయూ మండల కార్యదర్శి ఈరన్న లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమ అమరవీరుల ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు తెలిపారు. అమరవీరుల త్యాగాలను వృధా చేయమని వారు చూపిన సమరశీల బాటలో నడుస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు మరియు స్మార్ట్ మీటర్ల తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. కామ్రేడ్ రామకృష?, విష?వర్ధన్ రెడ్డి, బాలస్వామిల త్యాగాలను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి హనుమంతు, దస్తగిరి, హుసేని, ఈరన్న, అల్లాబకాష్ మరియు తదితర ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు...

## సింగిల్ విండో చైర్మన్ తలారి ఆంజినేయులుకు ఘన సన్మానం...

**- ఆంజనేయులును సన్మానించిన మాల మహానాడు నాయకులు**

**- మాలలకు సముచిత స్థానం కల్పించిన టీడీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన మాల మహానాడు నాయకులు...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఆగస్టు 28 :-** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాల తలారి ఆంజనేయులు కొద్దీ రోజుల క్రితం నూతన సింగిల్ విండో చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించారు... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు రాష్ట్ర రైతు తెలుగు అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి సహకారంతో పెద్దకడుబూరు మండలం కోపరేటివ్ సొసైటీ సింగిల్ విండో చైర్మన్ గా తలారి ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మల్లయోధులు మాల మహానాడు నాయకులు గద్దం నాగేంద్ర, ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు కేఎం హుస్సేనప్ప లు కలిసి నూతన సింగిల్ విండో చైర్మన్ భాద్యతలు స్వీకరించిన తలారి ఆంజనేయులును శాలవ, పూలమాలలు వేసి బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం తలారి ఆంజనేయులుకు మాల మహానాడు తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని గుర్తించి చైర్మన్ పదవి కల్పించినందుకు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలను సహకారం చేసే విధంగా ప్రతి ఒక్కరు రాజ్యాధికారంలో తమకు తోచిన పదవులు అనుభవిస్తూ జాతి అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సిద్ధు, పెద్దకడబూరు గ్రామ మాల మహానాడు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు.

### స్టాక్ బోర్డులలో ధరల వివరాలు నమోదు చేయాలి.



**మహానంది, పల్లె వెలుగు** రైతులకు ఎరువులు, యూరియా అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మహానంది తహసిల్దార్ రమాదేవి హెచ్చరించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ..రైతులకు ఎరువులు, యూరియా ప్రభుత్వం నిర?యించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యూరియా ఎరువులను, రసాయనిక ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు అమ్మితే వారి లైసెన్సులు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వైసీపీ నాయకునికి పరామర్శ

**బనగానపల్లె ఆగష్టు 28 పల్లె వెలుగు** కుమారున్ని కోల్పోయి దుఃఖంలో ఉన్న వైసీపీ నాయకున్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించి ఓదార్పు చెప్పారు.సంజామల మండలం ముక్కమల్ల గ్రామం దాసి తిరుపతి రెడ్డి కుమారుడు దాసి చైత్యన్య రెడ్డి వయసు ( 20 సంవత్సరాలు ) ఈ నెల 24 వ తేదీ మృతి చెందడం జరిగింది. గురువారం మాజీ శాసనసభ్యులు వారి స్వగృహానికి వెళ్లి తిరుపతిరెడ్డిని పరామర్శించి ధైర్యం నింపారు, అవుకు మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, ముక్కమల్ల గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పోచా వెంకట్రామిరెడ్డి, పొచా రామిరెడ్డి,శనివారపు వెంకట సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ కనక వెంకట రమణ,నీలి వెంకట సుబ్బయ్య ,తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ”



## టీడీపీ కూటమి మోసాలపై ఇంటింటికి రికాల్ టీడీపీ మ్యానిఫెస్టో” కార్యక్రమం

నందవరం, పల్లె వెలుగు ఆగస్టు 28 రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో నిరాశ మరియు ఆగ్రహం నెలకొంది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన కల్పించడానికి “ఇంటింటికి రికాల్ టీడీపీ మ్యానిఫెస్టో” అనే ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, నందవరం మండలంలోని గురుజాల,రాయిచోటీ గ్రామలలో మండల పార్టీ అధ్యక్షులు జే. శివారెడ్డి అధ్యక్షతన గురుజాల,రాయచోటి గ్రామ పంచాయతీ నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగింది. టీడీపీ కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 140 పైగా హామీలు, సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు కాలేదని వైసీపీ నాయకులు ప్రజలకు వివరించారు. రైతుల అప్పు మాఫీ, నిరుద్యోగ భ ృతి, విద్యార్థుల కోసం సరైన సదుపాయాలు వంటి అనేక హామీలు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. అభివ ృద్ధి పేరుతో కేవలం ప్రకటనల పాలన కొనసాగిందని, పేదలు, రైతులు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని వారు స్పష్టం చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు జే. శివారెడ్డి , రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందరరేగా మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని గత వైసీపీ ప్రభుత్వాన్ని ఉదాహరణగా చూపించారు.2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం “నవరత్నాలు” అనే సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాలను మెరుగుపరిచిందని వివరించారు. అమ్మ ఒడి, ఆసరా, రైతృభరోసా, పెన్షన్ కానుకలు, విద్యా దీవెన,వాలంటీర్ వ్యవస్థ,నిరుపేదలకు ఇళ్ల పట్టలు మంజూరు చేసి పక్కా గ ృహాలను మంజూరు, అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు కోట్లాది ప్రజలకు నేరుగా ఆర్థిక సహాయం అందించబడింది. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పారదర్శక పాలనను తీసుకువచ్చారు. ఆరోగ్యరంగంలో ఆరోగ్యశ్రీ, కుటుంబ వైద్యుడు వంటి పథకాలతో వైద్యం అందరికీ చేరువైంది. టీడీపీ కూటమి పాలన మరియు వైసీపీ పాలన మధ్య తేడా చాలా స్పష్టమని వైసీపీ నాయకులు ప్రజలకు వివరించారు. టీడీపీ కూటమి పాలనలో మోసపూరిత వాగ్దానాలు మాత్రమే ఉండగా, వైసీపీ పాలనలో హామీలను నిజాయితీగా అమలు చేశారని వారు తెలిపారు. పేదల కోసం పని చేసే ప్రభుత్వం వైసీపీదేనని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో వికలాంగులకు వారి అర్హత ఆధారంగా ప్రభుత్వ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగులకు ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసింది.వాటి ఆధారంగా వారికి పించన్లు మంజూరు చేసింది.కాని ఇప్పటి టీడీపీ కూటమి ప్రభుత్వం వికాలాంగులకు పింఛన్లు రద్దు చేసి గత ధ్రువీకరణ పత్రాలు నకిలీ పత్రాలు అని మరల వైద్య పరక్షలు నిర్వహించి ఇప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందాలని అప్పటి వరకు పించన్లు నిలుపుదల చేస్తున్నట్లు ప్రభుత్వం నోటీసులు జారిచేయడం జరిగింది ఇలా వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అప్పటి అర్హత ఇప్పుడు లేక పోవడం ఏంటో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తుందో ఎలా నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచుతున్నారు అని ప్రజలు గ్రహించి మంచి చేసిన వైసీపీ వైయస్ జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోరావాలని ప్రజలు కూటమి టీడీపీకి గట్టి బుద్ధి చెప్పాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణంలో, ప్రతి పల్లెలో వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీకి సానుభూతి చూపే ప్రజలపై వేర్వేరు దాడులు, అక్రమ కేసులు, రేడ్ బుక్ ఆధారిత ఫిర్యాదులు పెట్టి దారుణంగా నొక్కిఉండడం జరుగుతోందని వీటిని ప్రతికూలంగా ఉపయోగించి, తమ రాజకీయ వ్యతిరేకులను చూపుతూ, టీడీపీ కార్యకర్తలకు ఏ విధమైన కేసులు లేకుండా, పూర్తి రక్షణ మరియు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని, ఈ పరిస్థితి ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ వ్యతిరేకంగా చేస్తున్న దాడిగా ఉంది అని మండిపడ్డారు. వైసీపీ నేతలు, “ప్రజల సమస్యలపై ద ృష్టి పెట్టాల్సిన పోలీసులు, పార్టీ వ్యతిరేక కార్యకర్తలపై చర్యలు చేపడుతూ, ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే



రాజకీయ ఒత్తిడి స ృష్టించే మార్గం” అని పేర్కొన్నారు. ఈ వ్యవహారం వల్ల ప్రజల్లో భయ పరిస్థితి, రాజకీయ అసమానత, మరియు ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతోంది అని తెలిపారు. ప్రతి పల్లె, పట్టణంలో ప్రజలు, కార్యకర్తలు ఈ అక్రమ దాడులపై తీవ్రమైన అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలతో సహానుభూతి వ్యక్తం చేసే ప్రజలు, తమ హక్కుల రక్షణ కోసం అధికారులను ఎదుర్కోవలసి వస్తుందని, అలాగే తదుపరి ఎన్నికల్లో కచ్చితమైన మెసేజ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం వసతి భత్యం, ల్యాప్‌టాప్‌లు, విద్యా దీవెన, బడి కిట్లు వంటి పథకాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేకమైన ప్రభుత్వ పాఠశాలలు విద్యా పరంగా ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా మారాయి. ప్రతి గ్రామానికి ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సచివాలయాలు, మొబైల్ వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వైద్య సేవలు ప్రతి పేద కుటుంబానికి చేరువ అయ్యాయి. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని పునర్నిర్మాణం, %ఖీఅఎవతీ చీవ్% పునరుద్ధరణ, నగరంలో మలిన పదార్థాల శుభ్రత,ఆదాయాల పెంపు వంటి ప్రాజెక్టులు చేపడుతూ అభివ ృద్ధిని ముందుకు నడిపిస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టులలో కొంతమంది వర్గాలకే లాభం, పేదలకు తగ్గిన ప్రయోజనాలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో జెట్పిటీసీ నిఖిల్ చక్రవర్తి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపురం హరిరెడ్డి, నియోజకవర్గ ఆర్.టి.ఐ అధ్యక్షులు రాజ శరత్,మండల బిసి సెల్ అధ్యక్షులు చిన్న రాముడు,మండల యువజన అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ వీరాస్వామి,ఉప సర్పంచ్ రామలింగడు,నరసింహ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నరసింహ రెడ్డి,చిన్న నరసింహుడు,జాన్,రాజ రెడ్డి,కురువ బీరప్ప,తెలుగు లక్ష్మన్న,ప్రభాకార్,శేఖర్,యల్లారెడ్డి,సక్కరప్ప,శివన్న,డోలు దాముడు,నీలకంఠ రెడ్డి,రంగారెడ్డి,సంజీవ రెడ్డి,బాలారెడ్డి, నరసింహులు,శంకర్ రెడ్డి,రాముడు,నర్సింహులు, సోమన్న, వెంకటేష్,హనుమంతు,మల్లయ్య,బద్రి,ప్రభాకర్,అత్తావుల్లా,రమేష్,నరసింహులు,నాగప్ప,నాగరాజు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి షరీఫ్ పాల్గొన్నారు.

# 22 కోట్లతో రైతులకు వరం . విజయ డైరీలో జగన్ విజన్.

### చైర్మన్ ఎస్ వి జగన్ విజయ రహస్యం.

### నాలుగు అంశాలపై ప్రత్యేక దృష్టి.

### 2021-25లో రైతులు, కార్మికులకు చారిత్రాత్మక లాభాలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా విజయ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి పదవీ కాలంలో పాడి రైతులకు, కార్మికులకు ఎన్నడూ లేని స్థాయిలో మేలు జరుగుతోంది. రైతులు పక్కకు పోకుండా డైరీకే పాలు సరఫరా చేస్తుండటానికి ఇదే కారణమని ఆయన చెబుతున్నారు.

**ఇప్పటివరకు పాడి రైతులకు చేసిన సహాయం.** పాడి రైతులకు నాలుగేళ్లలో రూ.17 కోట్ల సాయం. ఉద్యోగులు, కార్మికులకు రూ.3.50 కోట్ల బోనస్.గేదెల కొనుగోలు రైతులకు 20% రాయితీ కింద రూ.1.10 లక్షలు.మరణించిన రైతుల కుటుంబాలకు రూ.15 లక్షల సహాయం.“రైతులు, కార్మికులు, ఉద్యోగులే విజయ డైరీకి బ్యాక్‌బోన్” అని జగన్ పేర్కొన్నారు.

**ఆధునీకరణ భారీ వ్యాపారం.** 2024-25లో విజయ డైరీ వార్షిక వ్యాపారం రూ.310 కోట్లకు చేరిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు 1.30 లక్షల లీటర్ల పాలు సేకరించి, 1.20 లక్షల లీటర్ల అమ్మకం జరుగుతోందని చెప్పారు. అంతేకాక, రూ.36 కోట్లతో డైరీ మరమ్మతులు, ఆధునీకరణ చేపట్టామని వెల్లడించారు.

**ఇంకా ఎంతో చేయాలి.** “సహకార సంస్థలు నిలబడటం కష్టమని అనుకున్నా, రైతుల నమ్మకం, సహకారంతో విజయ డైరీ విజయ పథంలో ముందుకు సాగుతోంది. రైతులకు మరింత మేలు చేయాలని నా సంకల్పం. ఆ దిశగా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రైతు బాగుపడే వరకు పట్టువదలను” అని జగన్ స్పష్టం చేశారు.

## మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్.



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారు ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ ఎంపీపీ వీరేష్ , మాజీ సర్పంచ్ మహమ్మద్ అలీ, ఈనాయితుల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు. సిపిఐ .

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించి స్మార్ట్ మీటర్లను రద్దు చెయ్యకపోతే 2000 సంవత్సరం నాటి విద్యుత్తు ఆందోళన ఉద్యమం తప్పదని, ఆ ఉద్యమంలో నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది నేడు కూడా తెలుగుదేశం అధికారంలో ఉంది కనుక ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తే బషీర్ బాగ్ విద్యుత్ ఆందోళన తప్పదని అందుకు తెలుగుదేశం పార్టీ బాధ్యత వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, ఉమ్మడి జిల్లా ఏఐ టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి మురళీధర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ హెచ్చరించారు. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద సిపిఐ శాఖ కార్యాలయంలో నాటి ఉద్యమంలో అమరులైన బాలస్వామి, రామక ృష? , విష? వర్ధన్ రెడ్డి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

**ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ** రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు తెలుగుదేశం పార్టీ స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగించేందుకు వస్తే మీట్లర్ల ను పగలు గొట్టండి అని మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలుపరచకుండా తూట్లు పొడుస్తున్నారని తెలిపారు . ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఆందోళనలో భాగంగా 2000 సంవత్సరం ఆగస్టు 28న నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంక్ షరతులకు తలొగ్గి ప్రైవేటీకరణ విధానాల అమలు, విద్యుత్‌రంగ సంస్కరణల్లో భాగంగా చంద్రబాబు సర్కార్ విద్యుత్‌చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర?యంపై అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయని అన్నారు . గణనీయంగా పెరిగిన గ ృహావసరాల కరెంట్ చార్జీలను తగ్గించాలంటూ పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వెల్లువెత్తినా సీఎం చంద్రబాబు పట్టించుకోలేదు. తొలుత సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఇతర




వామపక్షాలు కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టాయనిదాదాపు నాలుగు నెలలపాటు సాగిన నిరసనల సందరరేగా 25 వేలకు పైబడి కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయని మరోవైపు అప్పటి సీఎల్పీ నేత రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలోనూ విద్యుత్ చార్జీల ఉద్యమం ఉధ ృతమైందని అన్నారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 90 మంది ఎమ్మెల్యేలతో విపక్షనేత డాక్టర్ వైఎస్సార్ నిరవధిక నిరాహారదీక్షను మొదలుపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలేలా చేశారని చెప్పారు . విద్యుత్ చార్జీల వ్యతిరేక ఉద్యమం తీవ్రమవుతున్న దశలోనే శాసనసభ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం నిర?యం తీసుకోగా, ఆగస్టు 28న వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ విడివిడిగా ‘చలో అసెంబ్లీ’కి పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు . అడుగడుగునా పోలీసులు అడ్డంకులు కల్పించినా వేలాదిమంది కార్యకర్తలు ఇందిరాపార్కు ధర్నాచౌక్‌కు చేరుకున్నారని తెలిపారు . అక్కడి నుంచి శాంతియుతంగా గుంపులు గుంపులుగా అసెంబ్లీ వైపు కదిలారని, ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో నిలువరించే ప్రయత్నం చేసినా వాటిని తోసుకుంటూ ప్రదర్శనగా బషీర్‌బాగ్ వైపు సాగారు.

బషీర్‌బాగ్ చౌరస్తాలోని ఫ్లైఓవర్ కింద పెద్దసంఖ్యలో పోలీసులను మోహరించి అశ్వికదళాలు సైతం కదంతొక్కుతూ కార్యకర్తలు చేరుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ లాఠీచార్జీలు, భాష్పవాయుగోళాలు ప్రయోగించి, గుర్రాలతో అడ్డుకునే చర్యలు తీవ్రం చేశారు. అయినప్పటికీ అసెంబ్లీ వైపునకు పరుగులు తీస్తున్న కార్యకర్తలపై చివరకు పోలీసు కాల్పులు జరపడంతో సత్తెనపల్లి రామక ృష?, బాలస్వామి, విష?వర్ధన్‌రెడ్డిలకు తుపాకీ గుళ్లు తగిలి అసువులు బాశారనిఆ విధంగా బషీర్‌బాగ్ ప్రాంతం రక్తసిక్తమైందని తెలిపారు. రాష్ట్రంలో అధికారం ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ - ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని కామ్రేడ్ రామక ృష?,విష?వర్ధన్ రెడ్డి , బాలస్వామి ఆశయాలను కొనసాగిస్తామని పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటక ృష?, అనంతయ్య, ఆలం భాష, దస్తగిరి, మౌలాలి, రమేష్, వెంగళరావు, పాణ్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రమాద బాధితురాలికి రెడ్ క్రాస్ సాయం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28 : మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో ఎస్సీ కాలనీలో నాలుగు రోజుల క్రితం జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో దర్గా మరియమ్మ అనే మహిళకు సంబంధించిన గుడిసె పూర్తిగా కాలిపోయింది. గుడిసెలో ఉన్న రెండున్నర తులాల బంగారు నగలతో పాటు, 50 వేల రూపాయల నగదు కూడా కాలిపోయింది. ఇంట్లో సామానంత పూర్తిగా కలిపోవడంతో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయాన్ని గుర్తించిన రెడ్ క్రాస్ సంస్థ బాధితురాలికి గురువారం సాయం అందించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలం రెడ్ క్రాస్ ప్రతినిధులు షరీఫ్, శ్రీనివాసులు, మోహన్,భాస్కర్ నారాయణ,తదితరులు జిల్లా రెడ్ క్రాస్ వారు అందజేసిన కిచెన్ కిట్ల తోపాటు వంట సామాగ్రిని కూడా బాధితురాలికి అందజేశారు.

## దొర్నిపాడుమండలంలో పూజలు అందుకుంటున్న గణనాధులు



దొర్నిపాడు ఆగస్టు 28పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో గల ప్రతి గ్రామంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణనాధులు పూజలు అందుకుంటున్నారు, వినాయక మండపాలలో కొలువుదీరిన విగ్రహాలకు బుధవారం నుండివినాయక చవితి పండుగ సందరరేగా పురోహితులు ఇంద్రగంటి క ృష?శాస్త్రి, దోర్నాల శ్రీధర్ శర్మ ఇంద్రగంటి శశికాంత్ శర్మలు బొజ్జ గణపయ్యకు విశేష పూజలు నిర్వహించారు పండుగ సందరరేగా మండపాల వద్ద చిన్నారులచే కోలాటం ,కుర్చీలాట వివిధ సాంస్కృతిక పోటీలను ఏర్పాటు చేసి చిన్నారులకు ప్రోత్సాహ బహుమతులుగాచిరు కానుకలను అందజేశారు

## రేపు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

### పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం “ఓపెన్ ఫోరం” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చున్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధపనులను పరిశీలించిన ఎంపీడీవో ,సర్పంచ్




దొర్నిపాడు ఆగస్టు 28 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని గుండుపాపలగ్రామంలో పారిశుద్ధ పనులను పై గురువారం ఎంపీడీవో సావిత్రి, సర్పంచ్ వెంకటేశ్వర్లు సహకార సంఘం చైర్మన్ టిడిపి నాయకుడు కాశీ విశ్వనాథరెడ్డి లుపరిశీలించారుగ్రామంలోని ప్రజలు వారి వారి ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారం వంటి వాటిని పరిశుద్ధ కార్మికులు సేకరిస్తున్నారాలేదా అనేవాటిపై ఎంపీడీవో సర్పంచ్ గ్రామంలోని వీధులను పరిశీలించి వాటిపై ప్రత్యేక ద ృష్టి సారించారు, పారిశుద్ధ కార్మికుల చేత చెత్త బండిలో వాటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ వర్షాకాలం ద ృష్టి పెట్టుకొని గ్రామ ప్రజలు అనారోగ్యాలు గురి కాకుండా గ్రామంలో ఉన్న మురికిని చెత్తాచెదారని డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని ఆమె వారికి సూచించారు ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ శకుంతల.




మహానంది, పల్లె వెలుగు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ జి. శకుంతల పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె మజారా గ్రామమైన ఆంజనేయపురంలో హెచ్ఐవి ఎయిడ్స్ , సుఖ వ్యాధులు, మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరికీ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి సంపూర? అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు.హెచ్ఐవి ఎయిడ్స్, ఎలా వ్యాపిస్తుంది, అది సోకకుండా ఇలాగే జాగ్రత్తలు తీసుకోవాలి, సుఖ వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్బిసి మెయిన్ కెనాల్కు అడ్డుకట్ట వేసేదెవరు ?

## ఎడమ గట్టు నరికేసి ఎస్కేప్ ఛానల్కు కృష్ణాజలాలు మళ్లించేదెవరు ? నీకు తేల్చమని జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శి కి లేఖ వ్రాసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్‌లోని ఎస్ ఆర్ బి సి రెగ్యులేటర్ ద్వారా ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువకు కృషా? జలాలు అందకుండా శాశ్వత అడ్డుకట్ట వేసి ఎడమవైపున వున్న కట్టను అడ్డంగా నరికేసి ఆ నీటిని ఎస్కేప్ ఛానల్‌కు మళ్లించడం రాయలసీమ గొంతు కోయడమేనని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్న అభ్యంతరాలను, రాయలసీమ హక్కులకు గండి కొట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శికి బొజ్జా దశరథరామిరెడ్డి మెయిల్ ద్వారా లేఖను పంపారు. గురువారం నంద్యాల పట్టణంలోని సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూక ృషా? జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13.08.2005న జారీ చేసిన జీ.ఓ. నెం. 170 లో, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన 120 టీఎంసీల నీటిని శ్రీశైలం జలాశయం నుండి 30 రోజుల్లో అందించాలన్న లక్ష్యంతో అనేక కీలక నిర?యాలు తీసుకుందనీ వాటిలో ప్రధానంగా

1.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కులకు పెంపు. 2.శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (ఎస్ ఆర్ ఎం సి) సామర్థ్యాన్ని రోజుకు నాలుగు టీఎంసీలకు పెంపు. 3.బనకచర్ల వద్ద అదనపు రెగ్యులేటర్ నిర్మాణం. 4.ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచడం (బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు వరకు) 5.గాలేరునగరి ప్రాజెక్టుకు అవసరమైన ప్రత్యేక కాలువలు, నిర్మాణాలు (గోరుకల్లు నుండి ఆవుకు రిజర్వాయర్ వరకు). ఈ కార్యక్రమాలలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (ఎస్ ఆర్ ఎం సి) మరియు బనకచర్ల వద్ద అదనపు రెగ్యులేటర్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, ఎస్ ఆర్ సి టి మరియు గాలేరునగరి ప్రాజెక్టులకు అత్యంత అవసరమైన ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువ విస్తరణ నిర్మాణాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వలన, ఇరవై సంవత్సరాల తరువాత కూడా 12,000 క్యూసెక్కుల నీటినీ తీసుకోలేని దుస్థితి నేటికీ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలనపరమైన అనుమతులు లభించి రెండు దశాబ్దాలు గడిచినా కాలువ సామర్థ్యాన్ని పెంచకపోవడం, రాయలసీమ సాగునీటి రంగ అభివ ృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి, నిర్లక్ష్యాలను ప్రశ్నించే పరిస్థితి ఏర్పరిచిందన్నారు.ఈ నిర్లక్ష్యానికి పరాకాష్టగా, ఎస్ ఆర్ టి సి రెగ్యులేటర్ ద్వారా విడుదలైన నీరు గోరుకల్లు రిజర్వాయర్‌కు చేరకుండా శాశ్వత అడ్డుకట్ట వేయడం, ఆ నీటిని ఎస్కేప్ ఛానల్ ద్వారా కుందూ నదిలోకి మళ్లించడం జరిగిందనీ, ఇది రాయలసీమ ప్రాజెక్టుల అసలు ఉద్దేశ్యాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా, రాయలసీమ ప్రజల సాగునీటి హక్కులపై బహిరంగ దాడి వంటిదేనని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శి కి వ్రాసిన లేఖలో కొన్ని కీలక అంశాలను ప్రస్తావిస్తూ రెగ్యులేటర్ ద్వారా ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువకు క ృషా? జలాలు వెళ్లకుండా శాశ్వత అడ్డుకట్ట వేసి, ఆ నీటిని ఎస్కేప్ ఛానల్ కు మళ్లించే నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ పనులకు పాలనపరమైన అనుమతులు ఎవరు, ఎప్పుడు ఏ లక్ష్యంతో ఇచ్చారో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే, రాయలసీమకు ద్రోహం తలపెట్టిన, ఈ చర్యలకు పాల్పడిన బాధ్యులైన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బొజ్జా తన లేఖలో ప్రధాన కార్యదర్శిని డిమాండ్ చేసారు.అదే విధంగా ఎస్ ఆర్ సి సి ప్రధాన కాలువ ద్వారా క ృషా? జలాలు గోరుకల్లు రిజర్వాయర్‌కి చేరడానికి ఉన్న అడ్డంకులను తొలగించి, 22000 క్యూసెక్కుల సామర్థ్యానికి తక్షణమే పెంచాలని విజ్ఞప్తి చేసారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టుకు నీరు అందించి, రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం తన బాధ్యతగా చొరవ తీసుకోవాలని అందుకు తగ్గట్లుగా కార్యాచరణ చేపట్టాలని జలవనరుల ప్రధాన కార్యదర్శిని కోరారు.

# చౌక దుకాణాల లోని తూకం మిషన్లతనిఖీ



దొర్నిపాడు ఆగస్టు 28 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చౌక దుకాణాల డీలర్లవద్ద గల తూకం మిషన్ తూకం రాళ్ళను,గురువారం తూనికలు కొలతల అధికారి, నాగరాజు ,తాసిల్దార్ సుభద్రలు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజలకు అందించే నిత్యావసర సరుకులను సక్రమమైన కొలతలు తూకాలతో వారికి అందించాలని వారు డీలర్ల కుసూచించారు, తూకం మిషన్ తూకం వేసే రాళ్ళను పరిశీలించి వాటికి సీల్ వేయడం జరిగిందని వారు తెలిపారు, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు షాపులపైచర్యలు తప్పవు అన్నారు అదేవిధంగా చౌక దుకాణాలలో మాంసం విక్రయ కేంద్రాలలో తూకాలలో తేడాలు ఉన్నట్లు మా ద ృష్టికి వస్తే చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామని వారన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# కొలువుదీరిన బొజ్జ గణపయ్య

### అంగరంగ వైభవంగా గణనాధునికి ప్రత్యేక పూజలు.

### పట్టణంలోని వై ఎల్ బి యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు.



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 27 ఆదోని పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో వినాయకచవితి సందర్బంగా గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధునికి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేసి హారతులిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగేలా చూడాలని వినాయకుడిని ఆ విఘ్న నాయకుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వై ఎల్ బి యూత్ సభ్యులు నరసింహస్వామి, పాటిల్ ధను వీరారెడ్డి, కార్తీక్, ప్రవీణ్, వీరేష్, ఉదయ్ కుమార్, పులికొండ, వీరేష్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాలలోని గెలిపి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత అయినటువంటి రామక ృష? ని గత మూడు రోజుల క్రితం చాబోలి రాస్తాలోని వారి స్వస్థలం వారి తండ్రి గత 80 సంవత్సరాల క్రితం వారి ఆధీనంలో ఉన్నటువంటి స్థలాన్ని ఉరుకుంద అనే వ్యక్తి పుక్కిలంతో ఆ స్థలాన్ని పడగొట్టి ఆ విషయం తెలిసిన వెంటనే రామక ృష? అస్లాం దగ్గరికి పోయి ఈ స్థలం వాది ఈ స్థలంలో నువ్వు ఎలా పడగొడతావని జరగడం రామక ృష? ని కురుకుందా అనే వ్యక్తులు ఉన్నటువంటి వ్యక్తులు దురాసేలాడి పరిమిత దాడి చేయడం భావించడం జరుగుతుంది. ఈ విషయంలో నంద్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని పరామర్శించి ఈ విషయం ఎలా జరిగింది ఈ విషయం జరగకుండా ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వము ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమైన విషయం అని చెప్పి నంద్యాల టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి చింతల అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఈ యొక్క రామక ృష? పెద్దలైనటువంటి గెలివి కొండయ్య , అప్ప వారి టైం లో అనేక చుట్టుపక్క గ్రామ ప్రజలు ఈ యొక్క ఫ్యాక్టరీలో పనులు చేసుకుంటూ ప్రజలకు మేలు చేసే వారే గాని కీడు చేసే వ్యక్తులు కాదని, చెప్పి తెలియజేయడం జరిగింది. మా తండ్రిగారి అయినటువంటి దాశరంగయ్య మాజీ కౌన్సిలర్ సహకారంతో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊ కొట్టు వాసు, టౌన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి ధరలు..

## అన్నదాతకు అండగా ఉంటామంటున్న వైఎస్సార్‌సీపీ నేతలు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మార్కెట్ యార్డ్‌లో ఉల్లి రైతుల ఆవేదన వర?నాతీతంగా ఉంది. వారం రోజులుగా తాము పండించిన ఉల్లిని అమ్ముకోవడానికి కొనేవారు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వింటాలు రూ.100 నుంచి రూ.300 మాత్రమే ధర పలుకుతుండటంతో కనీసం ఆటో ఛార్జీలకు కూడా రావడం లేదని రైతులు కన్నీరు పెట్టుకున్నారు.

**లక్షల ఖర్చు, వేలల్లో ఆదాయం:** ఒక ఎకరం ఉల్లి పండించడానికి రూ.1 లక్ష నుంచి రూ.1.30 లక్షల వరకు ఖర్చవుతుందని, పంట 50 నుంచి 70 క్వింటాళ్లు వచ్చినా మార్కెట్లో ధరలు పతనం కావడంతో కేవలం రూ.20 వేల నుంచి రూ.30 వేలు మాత్రమే చేతికొస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం ఉల్లి ధరలు తగ్గితే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు బజార్లలో విక్రయించిందని, కానీ కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగి తీవ్రంగా నష్టపోతున్నామని, ఈ పరిస్థితిలో ఆత్మహత్యలే శరణ్యమని రైతులు కన్నీరు పెట్టుకున్నారు.

**రైతులకు వైఎస్సార్‌సీపీ నేతల భరోసా:**

రైతుల ఆవేదన తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగాల భరత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్ రెడ్డి మార్కెట్ యార్డ్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్సార్‌సీపీ, జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా ఉంటారని ఎస్వీ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు.గతంలో జగన్ మోహన్ రెడ్డి పరామర్శల వల్ల పొగాకు, మిర్చి, మామిడి ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వాలు స్పందించాయని, ఉల్లి రైతుల కోసం కూడా జగన్ పోరాడతారని ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం వెంటనే రూ.2,000 నుంచి రూ.5,000 వరకు ఉల్లిని కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా విక్రయించాలని ఆయన డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లాలో 90% ఉల్లి సాగు అవుతుందని, సీజన్ మొదట్లోనే ఈ పరిస్థితి ఉంటే ఎలా అని వంగాల భరత్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కళ ృ తెరిచి ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, తిరుమలేష్ రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కార్పొరేటర్ మునియమ్మ పాల్గొన్నారు.

# నకిలీ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వాట్సాప్, ఎస్సెమ్మెస్, సామాజిక మాధ్యమాల్లో "%=ూ ఫైల్స్ వైరల్ అవుతున్నాయని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

**సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ:** సైబర్ నేరగాళ్లు ఈ నకిలీ ఫైల్స్‌ను విశ్వసనీయ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి, ప్రజలను మోసగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ ఫైల్స్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకుంటే, మీ మొబైల్ ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత, బ్యాంక్ ఖాతా వివరాలు దొంగలించబడే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు.

**నకిలీ ఏపీకే ఫైల్స్‌తో నష్టాలు:** ఎస్సెమ్మెస్ యాక్సెస్: నకిలీ ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తే, అది మీ ఎస్సెమ్మెస్‌లను యాక్సెస్ చేయగలదు. తద్వారా ఓటీపీ (%ూూ%)లను తెలుసుకుని, మీ బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు దోచేయవచ్చు. రిమోట్ నియంత్రణ: సైబర్ నేరగాళ్లు మీ ఫోన్‌ను రిమోట్‌గా నియంత్రించగలిగే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డు మోసాలు: మీ అనుమతి లేకుండానే క్రెడిట్ కార్డుల నుంచి ఆన్‌లైన్ లావాదేవీలు జరిగే అవకాశం ఉంది.

**జాగ్రత్తగా ఉండటానికి సూచనలు:** అనధికార లింకులు క్లిక్ చేయవద్దు: మీకు తెలియని లేదా అనధికారిక లింక్‌లను క్లిక్ చేయవద్దు. యాప్స్ ప్లే స్టోర్ నుంచే: ఎల్లప్పుడూ యాప్స్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ యాప్ స్టోర్ వంటి అధికారిక స్టోర్ల నుంచే డౌన్‌లోడ్ చేయండి.ఓటీపీ అలర్ట్స్ ఎనేబుల్ చేసుకోండి: మీ బ్యాంక్ ఖాతా లావాదేవీలకు సంబంధించి ఓటీపీ అలర్ట్స్‌ను ఎనేబుల్ చేసుకోండి. అనుమానాస్పద లావాదేవీలు ఉంటే: మీ అనుమతి లేకుండా ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తిస్తే, వెంటనే మీ కార్డును బ్లాక్ చేయండి. సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి 1930కు కాల్ చేయాలని లేదా %షుషు.ఎవవతీఎతీఅవవ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ప్రధానమంత్రి టీవీ ముక్తభారత్ అభియాన్ లో భాగంగా నంద్యాల టీవీ క్లినిక్ నందు డిక్షై మిత్ర ద్వారా పౌష్టికర కిట్లను పంపిణీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ.



నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 28 (పల్లె వెలుగు) ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ లో భాగంగా నంద్యాల టీబీ క్లినిక్ నందు జిల్లా వైద్య అధికారి, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీబి అధికారి ఆధ్వర్యంలో లో టీబీ వ్యాధిగ్రస్తులకు దాతలు (నిక్షయ్ మిత్ర) ద్వారా పౌష్టికర కిట్లను పంపిణి చేయడం జరిగింది, ఇందులో నంద్యాల జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ ఆర్. వెంకట రమణ ఇద్దరు టీబీ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకోన్నారు మరియు %ఖూూూ% మేడం డాక్టర్ ఎం శారదాబాయి ఒకరిని దత్త తీసుకున్నారు మరియు నంద్యాల వాస్తవ్యులు వి శివపార్వతి రెడ్డి పదిమందిని దత్తత తీసుకున్నారు ఆఫీస్ డాక్టర్ లు 3 రిని దత్తత తీసుకున్నారు దత్తత తీసుకున్న 15 మంది వ్యాధి గ్రస్తులకు పౌష్టికహర కిట్లను ఇవ్వడం జరిగింది డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రంగాలలో వారు మరియు ప్రముఖులు ముందుకు వచ్చి టీబీ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఒక వ్యాధిగ్రస్తునికి నెలకి 500 రూపాయాలు 6 నెలలకి 3 వేల రూపాయల విలువ చేసే పౌష్టికాహారం అందించ వలసి ఉంటుంది అని తెలియ జేశారు ఈ సందర్భంగా %ఖూూూ% ఆఫీసర్ డాక్టర్ శారద భాయ్ మేడం, మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రాస్తులకి మంచి పౌష్టికాహారం ఇవ్వడం ద్వారా టీబీ వ్యాధిని త్వరగా నయం చేయవచ్చు మరియు మ ృతుల సంఖ్యని తగ్గించ వచ్చు అని తెలిపారు. టీబీ వ్యాది నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరింవ్వాల్సిందిగా తెలియ జేశారు.

ఈ కార్యక్రమామ లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆర్. వెంకట రమణ %ఖూూూ% డాక్టర్. శారదా బాయి మరియు మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్. తేజస్విని, డాక్టర్. పీటర్ వసంత్, డాక్టర్ వినయ్,

నంద్యాల జిల్లా పి పి ఎం ఓఆర్డినేటర్

బి. నాగార్జున రెడ్డి మరియు టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 28న విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ





ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 28 ఈరోజు విద్యుత్ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు జోహార్లు సందర్భంగా ప్రతిజ్ఞ దినంగా కేంద్రంలో ఈరోజు ఆస్పరి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినం పాటిస్తూ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక విద్యుత్ చార్జీలు వేస్తే ప్రజలను సమీకరించి పోరాటాలకు సన్నద్ధం కావాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిబి బాలకృష? పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జి రంగస్వామి బి రామాంజనేయులుపార్టీ సభ్యులు చిన్న మల్లేష్ శేఖర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్. ఆటో యూనియన్ నాయకులు కుమార్ సీనప్ప నాగేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు దేవస్థానం నందు తలనీలాలు బహిరంగ వేలం రూ.51 లక్షల 77 వేలు రాబడి

పాణ్యం, ఆగస్టు 28, పల్లె వెలుగు: మండల పరిధిలోని ఎస్, కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ సేవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నాడు నిర్వహించిన తలనీలాలు బహిరంగ వేలం వేయడం ద్వారా రూ.51 లక్షల 77 వేల 777 రూపాయల రాబడి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామక ృష? తెలిపారు. దేవస్థానం నందు స్వామివారికి ఒక సంవత్సర కాలంలో భక్తులు సమర్పించిన తలనీలాల బహిరంగ వేలం నిర్వహించగా 13 మంది సభ్యులు పాల్గొన్నారు. ఒక్కొక్కరు రెండు లక్షలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనడం జరిగింది. బనగానపల్లె పట్టణానికి చెందిన బాల ఆంజనేయులు రూ.41 లక్ష 50 వేలకు హెచ్చు పాట దారునిగా ఈ వేలంపాటలో నిలిచారు.అనంతరం షీల్డ్ టెండర్ బాక్స్ ఓపెన్ చేయగా వేలంలో ఎవరు పాల్గొనలేదు.ఈ టెండర్ ఓపెన్ చేయగా గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన కాస్మోస్ హెయిర్ ఇంటర్నేషనల్ కంపెనీవారు రూ. 51 లక్షల 77 వేల 777 రూపాయలకు హెచ్చు పాట కోర్టు చేసి దక్కించుకున్నారన్నారు. గత సంవత్సరం 42 లక్షల 25 వేల 500 వందల రాగా,ప్రస్తుతం పాట 51 లక్ష 77 వేల777 రూపాయలు వచ్చిందన్నారు.గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 9 లక్షల 52 వేల 277 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు.ఈ వేలం నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ అధికారి అధికారి హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి,అర్చకులు నారాయణ స్వామి, సురేష్ స్వామి,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ వేలంపాట దారులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గణనాథులకు పూజలు





**-ఆకట్టుకుంటున్న ప్రతిమలు..**

**-ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి పర్యవేక్షణ..**

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలోని గ్రామాల్లో గణనాథులను మండపాల్లో కొలువుదిర్చి, గణనాథులకు ప్రత్యేక పూల అలంకరణ చేసి, ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పలు రూపాల్లో రూపుదిద్దుకున్న బొజ్జ గణపయ్య ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి.ఏకదంతుని మండపాలతో ఊరూవాడా కోలాహలంగా మారింది. మండలంలోని గ్రామాల్లో వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గణనాథునిని కొలువుతీర్చారు. బుధవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాథునికి పూల అలంకరణలు చేసి,ఆలయ కమిటీ, శ్రీ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నరసింహ గణనాథునికి సంకల్పం, వ్రత, మహా మంగళ హారతులు, మహా నైవేద్యం, తదితర విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయాలకు వెళ్లి గణనాథుని దర్శించుకొని, అర్చకులు నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అలాగే మహానంది క్షేత్రంలో వెలిసిన విఘ్నేశ్వరునికి చవితి వ్రతం ఆలయఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ వేద పండితులు గణపతీపూజ, పుణ్యాహవాచనం, మూలగణపతికి ప్రత్యేక అభిషేకం,పత్రిపూజ, గరికపూజ, వ్రతకథాశ్రవణం పూజలు వైభవంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో గురువారం రెండవ రోజు భక్తిశ్రద్ధలతో గణనాథులకు ప్రత్యేకంగా పూల అలంకరణాలు చేసి, పూజలు నిర్వహించారు. గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన సందర్భగా, ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లోని విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.మూడు రోజులు పూజలు అందుకున్న గణనాథులను మహానందిలోని అయ్యన్నగర్, గాజులపల్లె తెలుగుగంగ కాలువలలో ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేస్తారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల సాక్షిగా మరో ఉద్యమం: వామపక్షాల ప్రతిజ్ఞ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** విద్యుత్ ఉద్యమ అమరవీరులు రామక ృష?, విష?వర్ధన్ రెడ్డి, బాలస్వామిల స్మారకార్థం కర్నూలులో వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించాయి. 2000 సంవత్సరంలో నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన ఈ ముగ్గురు వీరుల వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వామపక్ష నేతలు ప్రతిజ్ఞ చేశారు. చంద్రబాబు తీసుకున్న స్మార్ట్ మీటర్లు, ట్రూ-అప్ ఛార్జీలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటాన్ని ప్రారంభిస్తామని శపథం చేశారు.

**చంద్రబాబుపై వామపక్ష నేతల విమర్శలు:** గత ఉద్యమ సూర్తి: సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి కర్నూలు జిల్లా నాంది పలికిందని గుర్తు చేశారు. జూలై 28న చంద్రబాబు ప్రసంగాన్ని అడ్డుకుని విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టామని తెలిపారు. ఆ తర్వాత ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో ముగ్గురు అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాల పాటు అధికారానికి దూరమయ్యారని విమర్శించారు. పాలకులు మారినా విధానాలు మారలేదు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత విద్యుత్ ఛార్జీల జోలికి వెళ్లనని చెప్పిన చంద్రబాబు నాయుడు, 2017 నుంచి ట్రూ-అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడం ప్రారంభించారని ఆరోపించారు. తర్వాత వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అదానీతో ఒప్పందాలు చేసుకుని స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టిందని, అందుకే ప్రజలు ఆయనను ఇంటికి పంపారని విమర్శించారు.

మాట తప్పిన చంద్రబాబు: జగన్ పాలనలో "బాదుడే బాదుడు" అంటూ చంద్రబాబు, లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే అదే స్మార్ట్ మీటర్లు, ట్రూ-అప్ ఛార్జీలను తిరిగి ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఈ కారణంగా 11 నెలల కాలంలో ప్రజలపై రూ.15,000 కోట్ల భారం పడిందని ఆరోపించారు.

**వామపక్షాల డిమాండ్లు:** స్మార్ట్ మీటర్లు రద్దు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలి. అదానీ ఒప్పందాలు రద్దు: అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి. కేసులు నమోదు: జగన్ మోహన్ రెడ్డి, అదానీపై కేసులు నమోదు చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే, రాష్ట్రంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్, సీపీఐ నగర కార్యదర్శి రామక ృషా?రెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు రాధాక ృష?, ఆనంద్ బాబు, గురుశేఖర్, సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం, మునెప్ప, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని అడ్డంకులు స ృష్టించినా తమ కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డీఎస్సీ పోస్టుల భర్తీపై మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. అయితే యువత బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నామన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూరాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.



# పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**పలు కాలనీలలో పార్కుల పరిశీలన**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని పలు కాలనీలలో అభివృద్ధి నోచుకోని పార్కులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల పార్కులను పరిశీలించారు. సి. క్యాంప్ ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ పార్క్, మద్దూరి నగర్ పార్క్, బిర్లా కాంపౌండ్ పార్క్, వీనస్ కాలనీ పార్క్-2 (ఖేలో ఇండియా), ప్రేం నగర్ పార్క్, ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్క్, ఎల్ఐసి కాలనీ పార్క్‌లను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ%ూ% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. నగరపాలక సాధారణ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్) ఫండ్స్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) నిధులతో ఆరు పార్కుల అభివ ృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఎన్‌క్యాప్ నిధులతో నూతన డివైడర్లపై పచ్చదనం పెంపు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.పౌరులు విహరించడానికి, పిల్లలు ఆడుకోవడానికి అనువుగా పార్కులను అభివ ృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, శుభ్రత వంటి అంశాలపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా "ఖేలో ఇండియా" ప్రతిపాదనల కింద వచ్చే పార్కులు, స్టేడియంలను త్వరితగతిన అభివ ృద్ధి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పార్కులు, స్టేడియంల అభివ ృద్ధి ద్వారా కర్నూలు నగరం మరింత అందంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరమైన వాతావరణం కలిగిన నగరంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏ.డి. విజయలక్ష్మి, డిఈలు గంగాధర్, క్రిష?లత, గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఏ.ఈ. భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పాసింగ్ పద్ధతిని రద్దు చేయాలి

## సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 28** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆదోని వ్యవసాయ జాతీయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న పాసింగ్ పద్ధతిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సిపిఐ, ఏపీ రైతు సంఘల డిమాండ్ చేశారు ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, ఏపీ కౌంటర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ,సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు,ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శి మదిరి ఎల్లప్ప,బాసాపురం గోపాల్ గురువారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒకపక్క దళారీలతో రైతంగం నలిగిపోతుంటే మరోపక్క హమాలీలు మహిళా కూలీల చేతిలో రైతులు మోసాలకు గురవుతున్నారన్నారు. పాసిన్ పేరుతో వేరుసెనగ కాయలు పాసింగ్ చేస్తూ హమాలీ మేస్త్రి ఒక డబ్బా(10కేజీలు), మహిళా కూలీలు ఒక చాటు (8కేజీలు)పై మాటే తీసుకోవడంతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారన్నారు.క్వింటం వేరుశనగ తీసుకువచ్చిన, 100 క్వింటాలు వేరుశనగ తీసుకువచ్చిన ఇదే ధోరణి ప్రవర్తిస్తున్నారని అరికట్టేందుకు పాసింగ్ పద్ధతిలో రద్దు చేయడమే సరైనదన్నారు.తెచ్చిన దిగుబడులను పాసింగ్ చేసిన కూలీలకు వేతనాలు రైతులతో ఇప్పివ్వడం జరుగుతుందన్నారు.నిజంగా మహిళా కూలీలకు అన్యాయం జరిగితే ప్రత్యమ్నాయం చూపల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. తక్షణమే పాసిం పద్ధతిని రద్దుచేసి రైతాంగాన్నిబి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# గుండెపోటుతో విఆర్ఏ నాగన్న మృతి....



**రుద్రవరం. పల్లె వెలుగు:** మండల కేంద్రం రుద్రవరం లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ దూదేకుల నాగన్న (59) గుండెపోటుతో మ ృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గురువారం ఉదయం గుండె నొప్పి రావడంతో అతన్ని ఆసుపత్రికి తరలించే క్రమంలో మ ృతి చెందాడన్నారు. మ ృతుడు నాగన్న కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. వీఆర్ఏ మ ృతి విషయం తెలిసిన వెంటనే రెవెన్యూ సిబ్బంది వెళ్లి రెవెన్యూ శాఖ తరపున దహన సంస్కారాల నిమిత్తము రూ 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వీఆర్ఏల సంఘం తరఫున రూ 5000 ల ఆర్థిక సహాయం అందించారు. అనంతరము రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏ మ ృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రీ సర్వే డి టి వుశేని, విఆర్ఓ లు సంజీవరెడ్డి, నరసింహ, యువకాంత్, విశ్వనాథ్, అంకాలు, వెంకటేశ్వర్లు వీఆర్ఏలు భాస్కర్, నరసింహ తదితరులు ఉన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం పనులు.

**లూజు మట్టితో సైడ్ ట్రాక్ నిర్మాణం.**

**బురదమయం అయినా సైడ్ ట్రాక్.**


**ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.**





**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని రుద్రవరం ఎర్రగుడిదిన్నె గ్రామాల ప్రధాన రహదారిలో ఉన్న వాగుపై రూ 1 కోటి 46 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంతరాయం లేకుండా వెళ్లేందుకు సైడ్ ట్రాక్ నాణ్యతగా ఏర్పాటు చేస్తారు. అయితే రుద్రవరం ఎర్రగుడుదిన్నె ప్రధాన రహదారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనుల దగ్గర సంబంధిత కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను లూజు మట్టితో ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వర్షాలు కురుస్తుండడంతో లూజుమట్టి బురదమయం కావడంతో వాహన దారులు ప్రయాణం చేసే సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న కంబలూరు నుంచి సిరివెళ్ల వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో నంద్యాలకు వెళ్లే ప్రయాణికులు వాహనదారులు రుద్రవరం నుంచి ఎర్రగుడిదిన్నె మీదుగా రోజు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ వాహనదారులు బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన సైడ్ ట్రాక్ బురదమయం కావడంతో ప్రయాణికులు వాహనదారులు మోటార్ సైకిల్ నుంచి కిందపడి గాయాల బారిన పడుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను నాణ్యతగా నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: న్యాయ వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. కబర్థి సూచనల ప్రకారం కర్నూలులో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. తాంద్రపాడులోని ఐఐఐటీ డీఎం (%×××ు ణవీ%)లో నూతనంగా చేరిన విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఐఐఐటీ డీఎం రిజిస్ట్రార్ రాజ్ కుమార్ మాంజ్హివాల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

**వివిధ చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తులు:** ఈ సదస్సులో కర్నూలు సీబీఐ జిల్లా జడ్జి శోభా రాణి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బీ. లీలా వెంకట శేషాద్రి పాల్గొన్నారు. జడ్జి శోభా రాణి విద్యార్థులకు లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపై వివరించారు. అనంతరం జడ్జి లీలా వెంకట శేషాద్రి పీసీఆర్ చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డీన్ సత్తిబాబు, ప్రొఫెసర్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ తరహా అవగాహన సదస్సులు విద్యార్థులకు చట్టాలపై మరింత స్పష్టతను ఇస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిఐఎస్, ఐజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

## రెవెన్యూ విభాగం సిబ్బందితో సమావేశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (ఐజిఆర్ఎస్), జియోగ్రాఫిక్ ఇనార్మేషన్ సిస్టమ్ (జిఐఎస్) వివరాల ఆధారంగా ఆస్తి పన్ను మదింపు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగం సిబ్బంది, అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ%ౌా% నగరంలోని ఆస్తి పన్ను మదింపు ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతను సాధించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. ఇందుకోసం ఐజిఆర్ఎస్ (ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) ద్వారా రిజిస్ట్రేషన్ల ఆధారంగా ఆస్తి వివరాలను పునః పరిశీలించి, ఆస్తి పన్నును సవరించాలన్నారు. అలాగే జిఐఎస్ (జియోగ్రాఫిక్ ఇనార్మేషన్ సిస్టమ్) ద్వారా భౌగోళిక సమాచారం, స్థల వివరాలు సమన్వయం చేసి ఆస్తి మదింపులో తప్పులు రాకుండా చూడాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది ఈ పద్ధతులపై పూర్తి అవగాహనతో కర్తవ్యనిష‘తో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నగర ఆదాయం పెరగడానికి ప్రతి ఆస్తి సరిగ్గా రికార్డు చేయబడాలని, పన్ను వసూళ్లు సమర్థంగా జరగాలని స్పష్టం చేశారు. నగరంలో సుమారు 8 వేల దరఖాస్తులు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే, గతంలో వేలంపాటకు పెట్టినప్పటికీ ముందుకు రాని దుకాణాల విషయమై చర్యలు తీసుకోవాలని, వాటికి మరమ్మతులు, వసతులు కల్పించి మళ్లీ



వేలంపాటకు పిలవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, వాజీద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

## ఆదోని డీఎస్పీ హేమలత



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 28** కర్నూలు జిల్లా ఆదోనిలో ఆదివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సబ్ కలెక్టర్, డిఎస్పి హేమలత పేర్కొన్నారు గురువారం ఆదోని పట్టణంలో నిమజ్జనం వెళ్లేదారి ప్రధాన దారి అయినా , తిక్క స్వామి ఎక్బర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, బీమా సర్కిల్, శ్రీనివాస్ భవన్, గణేష్ సర్కిల్, న్యూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్, వినాయక ఘాట్ ప్రధాన దారులను తనిఖీ చేసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క ృష?, తాసిల్దార్ రమేష్, ఆర్ అడ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పద్మనాదం రెడ్డి పాల్గొన్నారు

# కదులుదాం!! కదం తొక్కుదాం!!





**- ఆదోని జిల్లాల ప్రకటించాలి...!**

**- పెద్ద హరివాణం మండలం గా ప్రకటించాలి...**

**-ప్రకటించిన మండలంలోకి గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చెయ్యాలి...**

**- మారుమూల ప్రాంతాలు విలీనంతోనే బాగు...**

**- పెద్ద హరివాణం కేంద్రంగా కొత్త మండలం సాదిద్దాం!!**

**హెూళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 28** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు, పేర్ల మార్పు, కొత్త మండలాల ఏర్పాటు పై మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఉపక్రమించిన విషయం తెలిసిందే, ఈ విషయంలో భాగంగా ఆదోని కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాట్లు పై పలు ప్రజాసంఘాలు, మేధావులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్న నేపథ్యంలో పెద్ద హరివాణం కేంద్రంగా కొత్త మండలంగా సాధిద్దాం. ఆ మండలంలోకి గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చేద్దామంటూ ఇరుగ్రామ పెద్దలు, ప్రజలు గురువారం గజ్జహల్లి శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవస్థాన ఆవరణంలో చర్చించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ తెరపైకి తెచ్చి మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటుచేసి ప్రజా అభిప్రాయ సేకరణకు నడుం బిగించిన శుభ సందర్భంగా ఆదోని కేంద్రంగా ఆదోని కొత్త జిల్లా ఏర్పాటుతోపాటు ఆదోని మండలం పునర్విభజనలో అంతరాగేంగా పెద్ద హరివాణం గ్రామం కేంద్రంగా ఆదోని మండలంలోని పెద్ద హరివణం ,ఎడవల్లి ,బలదూర్, సంతకుల్లూర్ , మదిరె, జి హెూసళ్ళి, హనువాళ్ , చిన్న గోనేహాల్, చిన్న హరివాణం గ్రామాలతో పాటు హెూళగుంద మండలంలోని గజ్జహల్లి, పెద్ద గోసెహాల్, ఎండిహల్లి, ఇంగలదహాల్, వందవాగలి గ్రామాలు కలిపి కొత్త మండలం ఏర్పాటు ప్రజలకు అనుకూలంగా ఉంటుంది. అంతేకాక త్వరలో శాసనసభస్థానాల పెంపు జరిగినప్పుడు హాలహార్వీ, హెూళగుంద, కౌతాళం కొత్తగా ఏర్పడిన పెద్దహరివాణం మండలాలతో కలిసిన నియోజకవర్గం జిల్లాలోని భాషా పరంగా అల్పసంఖ్యాకులైన కన్నడ ప్రజలకు ఒక ప్రత్యేక నియోజకవర్గ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇందుకు సానుకూలంగా గ్రామ ప్రజలు మద్దతు తెలుపుతూ ఆదోని జిల్లాగా ప్రకటించి పెద్ద హరివాణం మండలం గా ప్రకటించి గజ్జహల్లి గ్రామాన్ని పెద్ద హరివాణం మండలంలోకి విలీనం చేయటం సాధనగా పోరాడుతామని గజ్జహల్లి గ్రామ ప్రజలు తెలిపారు.

# టీచర్ పోస్టుల్లో సత్తాచాటిన అభ్యర్థులు

## సర్కారు కొలువులు సాధించారు..

## ఆర్ఎస్ గాజులపల్లెలో పండగ వాతావరణం.





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ భాష కుమారుడు షేక్ కరీముల్లా ఎస్ జి టి గా, వీరారెడ్డి కుమారులు లక్ష్మిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డిలు పీఈటీలుగా, ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. అదేవిధంగా మండలంలోని పలువురు అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు.ఇటీవల విడుదలైన డీఎస్సీ ఉపాధ్యాయ ఫలితాల్లో యువత ఉద్యోగాలు సాధించడంతో గ్రామంలో సందడి నెలకొంది. టీచర్ కావాలన్న ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. రాత్రింబవళ్లు పడిన కఠోర శ్రమ ఫలితమిచ్చింది. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అన్న భారతరత్న ఏపీజే అబ్దుల్ కలామ్ మాటలను అవపోశానా పట్టారేమో ఆ విద్యార్థులు! లక్ష్యానికి అనుగుణంగా అహెూరాత్రులూ కష్టపడి చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు.ఎన్నడూ లేని విధంగా ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారు. భవిష్యత్తులో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు.ఉపాధ్యాయ వ ృత్తిని చేపట్టాలనే క ృషి పట్టుదలతో చదివి సత్తా చాటారు.తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు సర్పంచ్ అస్లాం భాష, జనసేన టిడిపి నాయకులు నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులతో సిఐ చర్చలు

## ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన బాధితులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులతో నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చర్చించారు. రెండు గ్రామాలకు చెందిన రైతులతో బండి ఆత్మకూరు స్టేషన్లో సీఐ మాట్లాడారు. నాలుగు నెలల క్రితం రెండు గ్రామాలకు చెందిన చాలామంది రైతులు చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన శాఖమూరి సుబ్బారెడ్డి అనే వ్యాపారికి సుమారు మూడు కోట్ల 60 లక్షల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని అమ్మడం జరిగింది. ధాన్యం అమ్మినప్పటికీ అందుకు సంబంధించిన డబ్బును చెల్లించడంలో వ్యాపారి సుబ్బారెడ్డి అదిగో ఇదిగో అంటూ రైతులను మభ్యపెడుతూ వచ్చాడు. అదిగాక వ్యాపారి సుబ్బారెడ్డి గత రెండు నెలల నుండి కరా?టక రాష్ట్రంలోని సిరిగుప్పలో కుటుంబంతో సహా చేరిపోయాడు. సిరిగుప్పకు చెందిన వ్యాపారి సుబ్బారెడ్డికి డబ్బు ఇవ్వాల్సిఉండగా సుబ్బారెడ్డి కూడా అక్కడే తిష్ట వేసి కూర్చున్నాడు. దీంతో రైతులు గత్యంతరం లేని పరిస్థితులలో ఆగస్టు 18న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అదిలాస్సింగ్ రానాకు ఫిర్యాదు చేశారు. ధాన్యం కొనుగోలు చేసి వ్యాపారి సుబ్బారెడ్డి తమకు ఎంతకు డబ్బు చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై నంద్యాల తాలూకా సిఐ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్ కు చేరుకొని బాధిత రైతులతో చర్చించారు. రైతులు ధాన్యం అమ్ముకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పది రూపాయలు తక్కువ అయినప్పటికీ ధాన్యాన్ని నగదుకే అమ్ముకోవాలని కూడా సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి డబ్బు ఇవ్వకుండా మభ్యపెడుతున్న వ్యాపారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సాధ్యమైనంత వరకు రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . సీఐ రైతు లతో చర్చించే సమయంలో ఎస్ఐ జగన్మోహన్ కూడా ఆయన వెంట ఉన్నారు.



**ఎమ్మెల్యే ను కలిసిన బాధితులు** నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన బాధిత రైతులు గురువారం రాత్రి శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిశారు. బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరులో రైతులు బుడ్డాను కలిసి వ్యాపారి శాఖమూరి సుబ్బారెడ్డి దాన్యం డబ్బులను ఇవ్వకుండా మభ్యపెడుతున్నాడు అన్న విషయాన్ని ఎమ్మెల్యే ద ృష్టికి తెచ్చారు. దాదాపు 100 మందికి పైగా రైతులు వ్యాపారి సుబ్బారెడ్డి కి ధాన్యాన్ని అమ్మడం జరిగిందని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. రైతులు ఎవరెవరు ఎంత ధాన్యాన్ని అమ్మారు అన్న విషయాలను వివరంగా తెలపాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ విషయంపైనే ఎమ్మెల్యే బుడ్డా నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి తో మాట్లాడడం జరిగింది.

**ఏ కోడూరు పార్నపల్లెలో ఎస్సై పర్యటన** బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ ఏ కోడూరు పార్నపల్లి గ్రామాలలో పర్యటించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి నిర్వాహకులతో ఎస్ఐ మాట్లాడారు. శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# కూలిన మట్టిమిద్దే.. తప్పిన ప్రాణాపాయం..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన రామయ్య ఆచారి మట్టి మిద్దె బుధవారం రాత్రి కూలిపోయింది. మట్టిమిద్దె పక్కన నిద్రిస్తున్న సమయంలో కూలడంతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి మిద్దె నాని కూలిందని బాధితుడు వాపోయారు. నిరుపేద రామయ్య ఆచారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



# ఎల్లార్తి ఊరుసు వాల్ పోస్టర్ విడుదల

**హెూళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 28** జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఎల్లార్తి శేక్షావలి షాషావలి సాహెబ్ ల 363 వ ఉరుసుకు సంబంధించిన వాల్ పోస్టర్ లను నంద్యాలలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎం.డి.ఫరూక్ చేతుల మీదుగా విడుదల చేసినట్లు ఎల్లార్తి దర్గా ఈ ఓ ఇమ్రాన్, టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈడిగ రాజేంద్ర గౌడ్, టీడీపీ మండల్ కన్వీనర్ వీరన్న గౌడ్, దర్గా నిర్వాహకుడు షాపిర్ ఖాన్ తెలిపారు. ఈ ఉష ఉత్సవాలు సెప్టెంబర్ నెలలో 18న గంధం 19న ఉరుసు 20న జహారత్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి సాహెబ్ వారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొయిన్, బంధప్ప, దిడ్డి నాగప్ప, డబ్బే ఎల్లప్ప, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి.

## ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి.

**మహానంది, పల్లె వెలుగు** వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి గురువారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహానంది మండలంలో మూడు రోజులపాటు పూజలు అందుకున్న వినాయకులను మహానందిలోని అయ్యన్నగర్, గాజులపల్లె తెలుగుగంగ కాలువలలో ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేసే సందర్భంలో, ఆయా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో వెళ్లే చిన్నారులతో తల్లిదండ్రులు వెంట ఉండాలన్నారు. నిమజ్జన వేడుకల్లో పోలీసుల సూచనలను పాటించాలన్నారు. మద్యం సేవించి వినాయక నిమజ్జనాల్లో పాల్గొన్న రాదని,వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా, నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.



# తేనెటీగల పెంపకంపై శిక్షణ

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో స్రవంతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు మహానంది మండలాన్ని తేనెటీగల పెంపకానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని నల్లమల అటవీ ప్రాంతం చుట్టూ ఉన్నందున,మండలంలో అరటి, పసుపు, మొక్కజొన్న పంటలను పండిస్తున్నారని, తేనె ఉత్పత్తి చేయడానికి వీలుంటుందన్నారు.తేనెటీగలు పెంపక విధానం, తేనెను మార్కెటింగ్ చేసే పద్ధతులు, ఆదాయం పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సురేష్ కుమార్,ఏపీఎం తిరుపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వాడవాడలా కొలువుదిరిన గణనాథుడు

**రాజుపాలెం మండలం ఆగస్టు 28 పల్లె వెలుగు** గ్రామాల్లో కొలువైన గణనాథుని ఉత్సవాలు బుధవారం ఘనంగా సాగాయి వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు కొన్ని గ్రామాల్లో పెద్ద వినాయక ప్రతిమలను కొలువుదీర్చారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు పోలీసు మండల స్థాయి అధికారులు వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు వెల్లాల పుణ్యక్షేత్రం టంగుటూరు వెలవలి గ్రామాల సమీపంలోని కుందూనది వంతెన పై నుంచి నిమజ్జనాలు చేయాలని నిర?యించారు





# విద్యుత్ పోరాట అమరవీరుల సూర్తితో విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్ల వ్యతరేకంగా పోరాడుతాం,(సిపిఎం)

గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 28కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అలంబిస్తున్న విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా పోరాడుతామని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే ,మోహన్ అన్నారు విద్యుత్ పోరాట అమర వీరుల సంస్కరణ సభ సందరరేగా విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, సర్ చార్జీల పేరుతో అధిక వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడుతామని గూడూరు బస్టాండ్ లో సిపిఎం పార్టీ ఆధ్వరంలో సిపిఎం నాయకులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ సందరరేగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి

జే ,మోహన్ మాట్లాడుతూ.... 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన నాటి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను చేసి విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రయత్నాలు చేస్తే, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాద్ బషీరాబాద్ లో వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని, ఆ పోరాటంలో ముగ్గురు (రామక ృష?,బాలస్వామి, విషు?వర్ధన్ రెడ్డి,) మరణించారని, నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని,, చనిపోయిన వారి పోరాట వలన 20 సంవత్సరాల వరకు ఏ ప్రభుత్వాలు కూడా విద్యుత్ సంస్కరణలు చేయడానికి సాహసించలేదని,, గత వైసిపి ప్రభుత్వం సర్చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, ఇలా రకరకాల చార్జీల పేరుతో ప్రజలపై అధిక విద్యుత్ భారాలు వేసి వసూలు చేసిందని,, ఈ విద్యుత్ బారాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దీంతోపాటు అదాని కంపెనీతో ఒప్పందం చేసుకొని విద్యుత్తును అదాని కంపెనీకి ప్రైవేట్ పరం చేయడానికి పూనుకున్నదని, అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నాలు చేసిందని, అందుకే ప్రజలు వైసిపి ప్రభుత్వం ఇంటికి పంపించిందని, నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా విద్యుత్ సర్చార్జిలను తగ్గిస్తుందేమోనని ఆశపడ్డ ప్రజలకు అడియాశలే మిగిల్చిందని, ఈ కూటమి ప్రభుత్వం కూడా విద్యుత్తును అదాని కంపెనీకి అప్పగించడానికి ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇండ్లకు బిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నదని, ప్రభుత్వాలు మారిన ప్రజలపై విద్యుత్ ద్వారాలు మాత్రం తగ్గడం లేదని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




విద్యుత్ చార్జీలం తగ్గించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన అమరవీరుల పోరాట సూర్తితో సిపిఎం పార్టీగా ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు,,, కార్యక్రమంలో సిపిఎం నాయకులు దానమన్న, కొమ్మురాజు, క ృప, నాగేష్, సురేష్, చిన్న రాజు, హమాలి సంఘం నాయకులు చిరంజీవి, పెద్ద సుధాకర్, ప్రభుదాస్, ఏసేపు, అబ్రహం, చిన్న సుధాకర్, సురేష్, కోళ్ల రవి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు,

## డేంజర్...డేంజర్ వద్దిరాల జంగం కాలనీ స్కూల్ దగ్గర విద్యుత్ తీగలు యమా... డేంజర్...!!!

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



మైలవరం ఆగస్టు 28 పల్లె వెలుగు మైలవరం మండల పరిధిలోని వద్దిరాల జంగం కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో దాదాపు 15 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకొనుచున్నారు. ఈ స్కూలులో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ అంతా చిన్న పిల్లలే చదివేది. కొంతమంది వ్యక్తులు ఈ కాలనీ నుండి ఇండ్లకు విద్యుత్ వైర్లు అనధికారికంగా మరియు ప్రమాద భరితంగా, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. ఈ ప్రమాదకరమైన విద్యుత్ వైర్ల ద్వారా ముఖ్యంగా స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు విద్యుత్ షాక్ కి గురికాక తప్పదు. ఈ విద్యుత్ వైర్ల విషయంలో పాఠశాల టీచర్ సులోచన మేడం గారిని ఓ పత్రికా విలేకరి వివరణ అడుగుగా, నేను ఇంతవరకు ఈ ప్రమాద భరితమైన విద్యుత్ వైర్లను చూడలేదు అంటున్న వైనం. అసలే వర్షాకాలం, అసలే చిన్న పిల్లలు, జరగరాని జరగని ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులు అంటున్న విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు. ప్రమాద భరితంగా విద్యుత్ వైర్ల విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులును స్థానికులు కోరుతున్నారు. ఇదే స్కూల్ పక్కన గత కొద్ది రోజుల క్రితం ఇదే విధంగా విద్యుత్ వైర్ల కిందికి యాలవడంతో 50 వేల రూపాయలు విలువచేసే గేదె విద్యుత్ వైర్లకు తగిలి విద్యుత్ షాక్ తో ప్రణాలు కోల్పోయింది. ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా సంబంధించిన అధికారులు. తగిన చర్యలు తీసుకోవాలని. కోరుతున్న స్థానికులు. ముఖ్యంగా ఈ విద్యుత్ వైర్ల సంబంధించి రోడ్డుపైన, మనుషులైనా, వీధి జంతువులైన ఎవరైనా అక్కడ విద్యుత్ వైర్లకు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. ఈ విషయంలో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపటీ ప్రమాదాలు జరగకుండా కాపాడాలని విద్యార్థిని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు స్థానికులు కోరుతున్నారు.

## పారదర్శకంగా మెగా డీఎస్సీ ( 2025 ) నిర్వహించిన కూటమి ప్రభుత్వం...!!!

### ఏపీ బీసీ సెల్ సెక్రటరీ అన్నేబోయిన కొండయ్య యాదవ్

### యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ( దన్నవాడ )

మైలవరం ఆగస్టు 28 పల్లె వెలుగు యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించి పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిన్న కూటమి. ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబడడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ సెక్రెటరీ అన్నే బోయిన కొండయ్య యాదవ్ ( ధన్నవాడ ) తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డకూటమి ప్రభుత్వం. యువత బాగు పడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డిమెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడు... అవన్నీ తట్టుకుని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులను నారా లోకేష్ తెస్తున్నారని కితాబు నిచ్చారు. 2014-19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వం... చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు జరిపి 1,80,208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర స ృష్టించారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందినవారే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసింది. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించింది. 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశారు. 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చింది...2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని. టీచర్ పోస్టులు 23 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని మెగా డీఎస్సీ ఇస్తానని యువతకు జగన్ రెడ్డి హామీనిచ్చి, అధికారం చేపట్టిన 4 ఏళ్ల 9 నెలల తరువాత 2024 ఎన్నికలకు సరిగ్గా 2 నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడు...ప్రతి ఏడాది డీఎస్సీ అని, అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా. మెగా, జంబో, మినీ డీఎస్సీ అని కాలం గడిపేసిన దగాకోరు జగన్ రెడ్డి అని విమర్శించారు. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురి చేసిన ఘనుడు జగన్ రెడ్డి. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు పెట్టడానికి ప్రణాళిక చేసిన తుగ్లక్ దేశంలో ఎక్కడైనా ఉన్నాడు అంటే కేవలం జగన్ రెడ్డి మాత్రమే... స్కూళ్ళకు రంగులు వేసి రంగురంగుల బెంచీలు, కుర్చీలు వేసి.. నాడు-నేడు అని కలర్ ఫుల్ పేజ్ యాడ్లు ఇచ్చుకుంటే విద్యారంగ ముఖచిత్రం మారదు అని వైసీపీ నేతలు తెలుసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,69,642 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై కక్ష సాధించింది. నిజామా కాదా....? పిఆర్సి సాధన కోసం ఉద్యోగులు నిర్వహించిన విజయవాడ బిఆర్టిఎస్ రోడ్డు ముట్టడికి ప్రయత్నించిన ఉపాధ్యాయులపై లాఠీ ఛార్జ్ చేయించారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాలు ముందు కాపలా పెట్టించారు... మరుగుదొడ్లను కడిగించారు... మధ్యాహ్న భోజన పథకం నాడు- నేడు పనుల బాధ్యతలను అప్పగించారు... ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని నిబంధన పెట్టింది... ఫోటోలు అప్లోడ్ కాకపోతే షోకాజ్ నోటీసులు ఇచ్చింది... సకాలంలో ఏ ఒక్క నెల జీతాలు ఇచ్చారా.. అని ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ సెక్రెటరీ ప్రశ్నించారు...?



## గణపతి పూజలో పాల్గొన్న టిడిపి లీడర్ భోదనం విజయభాస్కర్ యాదవ్ దంపతులు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని దుర్వేసి గ్రామంలో శ్రీ వినాయక చవితి పండుగ సందరరేగా తెలుగుదేశం పార్టీ లీడర్ భోదనం భాస్కర్ యాదవ్ పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ ప్రక ృతిని కాపాడుకోవాలనే సందేశాన్నిస్తూ -భగవంతుని సర్వవ్యాపితత్వాన్ని తెలియజేసే ఈ పర్వదినం సమస్త జీవుల సమభావనకు ప్రతీక. ఈ పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, గణేశుని ఆశీస్సులతో పనుల్లో ఆటంకాలు తొలగిపోయి, ప్రతి ఒక్కరు తమతమ రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. మట్టి వినాయక ప్రతిమను పూజిద్దాం, పర్యావరణహిత పద్ధతుల్లో నిమజ్జనం చేద్దాం. ప్రక ృతిని కాపాడుకుందాంన్ని క ృష?మ్మ అన్నారు. మా నియోజకవర్గానికి సంబంధించిన మా ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి కి ప్రతినిత్యం గణనాథుడి ఆశీస్సులు ఆమెకు ఉండాలని అభివ ృద్ధి బాటలో దూసుకు వెళ్తున్నందుకు మా నియోజకవర్గానికి ఎంతో మేలు చేసిన ఆమెకు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు..

## శ్రీ గోడల ఆంజనేయ స్వామి వినాయక భక్త బ ృందం

## గణపతి మండపం వద్ద మత సామరస్యం - ముస్లిం సోదరుల ఆతిథ్యం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వినాయక చవితి వేడుకల సందరరేగా కర్నూలులో మత సామరస్యం వెల్లివిరిసింది. నగరంలోని ఒక గణపతి మండపం వద్ద ముస్లిం సోదరులు సాయంత్రం వేళ భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు.వినాయక మండపానికి వచ్చిన భక్తులకు, ముఖ్యంగా పిల్లలకు, ముస్లిం యువకులు మత భేదాలకు అతీతంగా అల్పాహారం అందించారు. ఈ చర్య స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందరరేగా, ముస్లిం సోదరులు మాట్లాడుతూ, పండుగలు అందరివని, మత సామరస్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పింది. ఇలాంటి సంఘటనలు సమాజంలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని స్థానిక ప్రజలు ప్రశంసించారు. ఈ చర్య దేశానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## అక్రమ ఎరువు నిలువలను సీజ్ చేసిన ఇంఫోర్స్మెంట్ అధికారులు.

## అనుమతులు లేని 700 బస్తాలను ఫీల్ చేసిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 28 ఈరోజు ఆదోని పట్టణంలో రాబడిన సమాచారం మేరకు ఈరోజు రాయ్‌నగర్‌లో గల అవేజ్ లిమిటెడ్ ఎరువుల వ్యాపార సముదాయమును విజిలెన్స్ అండ్ ఎనోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు పవన్ కిషోర్ మరియు విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా,కంపెనీకి చెందిన సుమారు 35 టన్నుల (700 బస్తాలు) మ్యూరియేట్ ఆఫ్ పొటాష్, సుమారు రూ.10,85,000/- విలువగల ఎరువును ఎటువంటి నిల్వ అనుమతులు లేకుండా ఉంచినట్లు గుర్తించారు. తదనుగుణంగా సంబంధిత నిల్వను సీజ్ చేయడం జరిగింది.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం పరిధిలో గల ఉన్నటువంటి గ్రామాలలోపెసరవాయివినాయక చవితి పండుగ సందరరేగా పట్టాసంగా కొలు విదిరిన గణనాథుడు విశేషంగా పోదునందుకుంటున్న గణనాథుడు.. ఈ పర్వదినం సమస్త జీవుల సమభావనకు ప్రతీక. ఈ పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, గణేశుని ఆశీస్సులతో పనుల్లో ఆటంకాలు తొలగిపోయి, ప్రతి ఒక్కరు తమతమ రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను మట్టి వినాయక ప్రతిమను పూజిద్దాం, పర్యావరణహిత పద్ధతుల్లో నిమజ్జనం చేద్దాం. ప్రక ృతిని కాపాడుకుందాం అనే పద్ధతిలో అందరూ మట్టి వినాయక విగ్రహాలను పర్యావరణానికి భంగం కలవకుండా సాగిస్తే బాగుంటుందని గ్రామ ప్రజలకు తెలిపారు..



## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం



గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 28 గూడూరు పట్టణంలో వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం అన్నారు గురువారం కొన్ని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పి ఎన్ అస్లాం పాల్గొన్నారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ కులమతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని నిమజ్జనం సమయంలో వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక ద ృష్టి సారించి ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు ఈ%ఊ% కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్ ఖలీల్ భాష వైకాపా నాయకులు పత్తి రంగడు కొండగిరి గిడ్డయ్య చికెన్ వలి టీవీ ఈశ్వర్ కే శ్రీనివాసులు సింగనగిరి షీలా బోజుగు సుధాకర్ కుర్ని సంఘం నాయకులు చంద్రశేఖర్ జి నాగభూషణం శంకరప్ప రామక ృష? బాలస్వామి చిన్న నాగరాజు క ృష?మూర్తి శ్రీనివాసులు సూరి తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి, డాక్టర్.ప్రత్యూష



గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 28 గూడూరు లో వైరల్ ఫీవర్ ఇప్పటికే పడిన వర్షాలకు అంటువ్యాధులు వస్తున్నాయి. జలుబు, జ్వరంతో రోగులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు.వర్షాకాలం మొదలైంది. ఓ వైపు ఎండలు కాస్తున్నా%ొౌ% ఇంకోవైపు అడపా దడపా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో వాతావరణంలో మార్పులు కన్పిస్తున్నాయి. పట్టణ మరియు మండలాల్లోని చెదురు మదురు జల్లులు సైతం కురుస్తున్నాయి. సీజన్ మారే క్రమంలో ఏటేటా మొదట్లో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇప్పటికే గూడూరు లోని పలు ప్రాంతాల్లో ఎక్కువమంది దగ్గు, జలుబు, విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, గొంతు నొప్పి, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర?ంకాక పోవడం వంటివి కూడా సీజనల్ వ్యాధులుగానే చెప్పుకోవచ్చు. వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధుల్లో ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్-ఎ ఉన్నాయి. ఈ వ్యాధుల బారిన అన్ని వయస్సుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వ ృద్ధుల్లో ఈ వ్యాధులతో ఎక్కువ హానీ ఉంటుంది నీరు నిల్వకుండా చూసుకోవాలి. వీలైనంతవరకూ నూనెలు, మసాలాలతో కూడిన ఆహార పదార్థాలను తినటం తగ్గించాలి. గొంతునొప్పి వస్తే గోరు వెచ్చటి నీటిలో ఉప్పు వేసుకొని తరుచూ పుక్కిలించాలి. పట్టణ గ్రామ ప్రజలందరికీ ఇటువంటి సమస్య ఉంటే వైద్య పరీక్షలు ఉచితముగా చేసి మందులు ఇస్తామని వైద్యాధికారి, డాక్టర్. ప్రత్యూష పట్టణ ప్రజలకు తెలియజేశారు

## హిందూ మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు అన్న దమాం సురేష్



గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 28 ఊరి కట్టుబాట్ల ప్రకారం, హిందువుల ఆచార సంప్రదాయాల ప్రకారం 5 రోజులకు నిమజ్జనం నిర్వహించాలని గణేష్ మండప నిర్వాహకులు ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. %=ంం% గ్రామ వికాస సమితి విభాగ్ ప్రముఖ్ దమాం సురేష్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బ తీసే హక్కు ఎవరికి లేదని అది రాజ్యాంగ విరుద్ధమని తెలియజేసారు. భజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ మత స్వేఛకీ ఆటంకం కలిగించడానికి ఎవరికి హక్కు లేదని తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు మాట్లాడుతూ హిందువులు ఏకమయ్యే ఒకే ఒక్క పండుగ వినాయక చవితి అని హిందువుల ఐక్యతను దెబ్బ తీయడానికి హిందువుల మనోభావాలను దెబ్బ తీసే కుట్ర జరుగుతుందని ఆ ట్రాపులో ఎవరు పడొద్దని దేవుడితో రాజకీయాలు వద్దని మనం ఏ రాజకీయ పార్టీలో ఉన్నా పండుగ మాత్రం కలిపే జరుపుకోవాలని హిందువుల శక్తిని సమాజానికి చాటి చెప్పాలని ఆయన అన్నారు. భజరంగ్దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ పుట్టపాశం శంకర్ మాట్లాడుతూ 5 రోజులకు నిమజ్జనం అంగరంగ వైభవంగా జరగబోతున్నాదని అనవసరమైన వదంతులు ఎవరు నమ్మవద్దని చెప్పారు.కార్యక్రమంలో శివరాముడు,హరి, తారక్, భీమేష్ మొదలగునవారు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా మొక్కజొన్న పంట

### ఖరీఫ్లో అధికంగా సాగు చేసిన రైతులు



మైలవరం ఆగస్టు 28 పల్లె వెలుగు మైలవరం మండలంలో ఖరీఫ్ సీజన్ లో భాగంగా రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట సాగు చేసిన దగ్గరు నుండి వర్షాలు అనుకూలంగా కురవటంతో వేపుగా పెరిగి పచ్చని పరవళ్లుతో తొనికిష లాడుతున్నాయి. ముందుగా సాగు చేసిన పంట ప్రస్తుతం పూతతో పాటు ఎన్నులతో కనిపిస్తుంది. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పాటు అధిక దిగుబడి రావటంతో రైతులు మొక్కజొన్న పంట సాగుపై ద ృష్టి సారిస్తున్నారు. ఎందుకంటే మార్కెట్ లో క్వింటా 2,200 నుండి 2,400 వరకు ధర పలుకుతుంది. అందువలన ప్రతీ రైతు ఖరీఫ్, రబీ సీజన్ ల్లో మొక్కజొన్న పంట సాగుపైనే అధికంగా ద ృష్టి సారించటం విశేషం అని చెప్పవచ్చు. ముఖ్యంగా మొక్కజొన్న మైలవరం, తొర్రివేముల, రామచ్చేంద్రా య్యపల్లె, మాధవాపురం, వద్దిరాల, దన్నవడ, గొల్లపల్లె తదితర గ్రామాల్లో అధికంగా రైతులు సాగు చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ లో మొక్కజొన్న పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పకనే చెప్పవచ్చు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కోసిగిలో ప్రతిజ్ఞ దినం

పల్లెవెలుగు-కోసిగి.నేటి విద్యుత్ బారాలకు స్మార్ట్ మీటర్లకు సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు గురువారం వామపక్ష పార్టీలు ప్రజా (సిపిఐ , సిపిఎం) సంఘాలు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షత జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిపిన బషీరాబాగ్ కాల్పుల్లో విషు?వర్ధన్ రెడ్డి , రామక ృష? , బాలస్వామి అనే ముగ్గురు కార్యకర్తలు అమరులైనారు వారిని స్మరించుకుంటూ వారి త్యాగాలను వ ృథా కానివ్వబోమని వీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్లు ఇతర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల , పేదల సమస్యలను యుద్ధ ప్రాతిపదికంగా పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని పార్టీలను కలుపుకుని మరో పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ , సిపిఐ , సిపిఎం నాయకులు తాయన్న , ఓంకార స్వామి , రామకోటి , హనుమంతు , ప్రకాష్ , గోపాల్ , ఈరన్న , ఈరన్న , మహాదేవ్ , నాగన్న , ఆటో యూనియన్ నాయకులు మురళి , బి.ఎల్లయ్య , బి.తాయన్న , రవికుమార్ పాల్గొన్నారు...



# దొంగలను పట్టుకోవడంలో కర్నూలు పోలీసులు నైపుణ్యం: 44 మంది దొంగల అరెస్ట్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దొంగతనాలు మరియు ఇతర నేరాలకు పాల్పడుతున్న 44 మంది దొంగలను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ. 10,500 నగదు, రెండు బంగారు గొలుసులు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక కారు, స్కూటీ, ఒక కొత్త మొబైల్, 5 లీటర్ల నూనెను స్వాధీనం చేసుకున్నారు.కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు వ్యక్తులు - బెంజిగర్, నేషనల్ సై - 44 పై గతంలో జగన్నాథ్ గుట్టపై బైక్ పై వెళుతుండగా దగ్గరకు వచ్చి బైక్ ఆపి, వీడియో తీసి బెదిరించి వారి నుంచి డబ్బులు, బంగారు వస్తువులు దొంగిలించినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా దొంగల ముఠాలో మరికొంతమంది ఉన్నట్లు తెలిసింది.

**నేరగాళ్ళను పట్టుకోవడానికి వ్యూహం:** పోలీసులు నకిలీ దొంగలుగా నటించి, ఆ ముఠాలోని మరికొంతమందిని తమ డబ్బులు, బంగారు వస్తువులు దొంగిలించినట్లు నమ్మించారు. అనంతరం వారితో ఒక ఒప్పందం కుదుర్చుకుని, ఆగస్టు 19, 2025న రాత్రి 8 గంటలకు వారిని కలవడానికి ఆహ్వానించారు. పోలీసులు తమ కారులో వెళ్లి, వాస్తవాలను తెలియజేయకుండా ఒకరినొకరు మోసగించుకుంటూ మాట్లాడారు. నమ్మకం కుదిరిన తర్వాత, ఆ ముఠాలోని ఆరుగురు సభ్యులు పోలీసుల దగ్గరకు వచ్చారు. అప్పుడు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, విచారించి, మొత్తం 44 మందిని అరెస్టు చేశారు.

**ఈ కేసులో దొంగలుగా గుర్తించిన వ్యక్తులు:** గిట్టిగర్రి నాగెంద్రుడు (తండ్రి బాలన్న, వయస్సు 44, నం. జైంట్ నెంబర్ 77-1180, ముజాహర్ నగర్, కల్లూర్ పరిధి, కర్నూలు)కురవ రమేష్ (తండ్రి నారాయణ, వయస్సు 32, రాంలక్ష్మి గార్డెన్, బషీర్ పేట, ప్రస్తుతం %ఒఎ%9 కాలనీ, కర్నూలు) దురేకుల్ (మార్కెట్ బాచ్, తండ్రి దురేకుల పెద్ద మదరాలి, వయస్సు 30, దువ్వెనదేవరపాడు గ్రామం, కర్నూలు మండలం)



ఈ నేరాలకు పాల్పడిన వ్యక్తులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి, చట్ట ప్రకారం శిక్షించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దర్యాప్తులో సహకరించిన వారికి నగదు బహుమతులు అందించి సత్కరించారు.

**పోలీసుల విజ్ఞప్తి:**

పోలీసులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎవరైనా మహిళలు లేదా పురుషులు ఒంటరిగా వెళ్లేటప్పుడు, లేకపోతే ఏకాంతంగా ఉండేటప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, నేరగాళ్లను వెంటనే అరెస్ట్ చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏదైనా నేరం గురించి సమాచారం ఉంటే డయల్ 112, గాని లేదా 9121101062 కు ఫోన్ చేసి తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరారు.

## ఏపీ బీజేపీ స్పోక్స్ పర్సన్ గా నంద్యాల సీనియర్ న్యాయవాది



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఖాదర్ బాద్ నరసింగ రావు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ స్పోక్స్ పర్సన్ గా నియమితులయ్యారు. ఈ సందరరేగా వారికి నంద్యాల జిల్లా న్యాయవాదులు, బిజెపి శ్రేణులు, ఆత్మీయులు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభినందనలు తెలిపారు. ఖాదర్ బాద్ నరసింగరావు కుటుంబం స్వాతంత్రానికి పూర్వం నుంచే దాత ృత్వానికి, సేవకు మారుపేరుగా నిలిచింది. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన వారు హైందవ ధర్మాన్ని ముందుకు తీసుకువెళుతూ, ప్రజలను జాగ ృతి పరుస్తూ, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటున్నారు. వారు గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున ఎన్టీఆర్ జిల్లాకు పార్టీ పరిశీలకులుగా క్రియాశీలక బాధ్యతలు నిర్వహించారు.

## భూశక్తి ఎఫ్ పి ఓ - ఆర్గానిక్ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రం ప్రారంభోత్సవం,,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 28 పట్టణంలో గాంధీ నగర్ నందు ఆర్గానిక్ ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రం ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ నాబార్డ్ ఏజీఎం రామ సుబ్బారెడ్డి,కెనరా బ్యాంక్ ఎల్డీఎం రామచంద్రరావు,క ృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి,ఆర్డిప్ స్వఛరేద సంస్థ గౌరవ ప్రతినిధి కే భాస్కర్ ప్రతాప్,పెన్షనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరన్న అలాగే భూశక్తి ఎఫ్ పి ఓ సభ్యులు బిఓడి మెంబెర్స్ గ్రామాలనుండి వచ్చిన అభ్యుదయ రైతులందరూ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం గురించి రైతులకు, వినియోగదారలకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు సమైక్యంగా లాభసాటిగా వ్యవసాయం చేసుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.భూ శక్తి సహకార సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలు రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయని అభినందించారు.కెనరా బ్యాంక్ ఎల్డీఎం రామచంద్రరావు మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ వ్యాపార అభివ ృద్ధికి కావలసిన రుణ సదుపాయాలు ఉపయోగించుకొని,రైతుల అభివ ృద్ధి చెందాలని కోరారు.పెన్షనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరన్న మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రక ృతి వ్యవసాయ పంటలు పండించి అమ్మడం చాలా బాగుందని అన్నారు.ఇలాంటివి ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఆర్డిప్ స్వఛరేద సంస్థ గౌరవ ప్రతినిధి కే భాస్కర్ ప్రతాప్ మాట్లాడుతూ భూశక్తి రైతుఉత్పత్తిదారుల సంఘం మన ఆదోని ప్రాంతంలో రైతులకు ఉపయోగకరంగా వారి అవసరాలకు అనుగుణంగా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని వ్యవసాయం చేయడానికి క ృషి చేస్తుంది.ఇంకా మంచి వ్యాపార ప్రణాళిక ద్వారా గొప్ప విజయాలు సాధించాలని కోరారు.క ృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా ప్రక ృతితో పాటు ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందని,వినియోగదారులు అందరూ ఇలాంటి ఉత్పత్తులను వాడాలని, పురుగుమందుల అవశేషాలు లేని సహజ ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు అన్నారు.ప్రక ృతి వ్యవసాయ విధానాలు పాటిస్తు విజయవంతంగా పంటలు పండిస్తున్న అభ్యుదయ రైతులు వారి అనుభవాలు వివరించారు.బసల్ దొడ్డి అనిల్ కుమార్ హరిక ృష? చిన్న తుంబలం ఎల్లప్ప, చిన్న ఈరన్న,కూల్మంపేట రామాంజనేయులు, పల్లెపాడు వెంకటరెడ్డి, బండగట్టు మల్లికార్జున రైతులను సన్మానించారు.భూ శక్తి సీఈవో కరుణప్ప మాట్లాడుతూ గ్రామాల్లో మిగతా రైతులు వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రక ృతి వ్యవసాయ విధానాలు అధిక సంఖ్యలో పంటలు పండించాలన్నారు.దానికి కావాల్సిన ఆర్గానిక్ మందులు ఫిబ్సోల్ జీవన ఎరువులు రైతు సేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## బ్రాహ్మణపల్లి కానుగుల రాజారావుకు న్యాయం చేయాలి

### తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### విజయ్ కుమార్,ఆర్జీఎన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఎపి ఇంచార్జి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా,ఓర్వకల్ మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కానుగుల రాజారావుకు న్యాయం చేయాలనీ ఆర్జీఎన్ హ్యూమన్ రైట్స్ %౭% యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఎపి ఇంచార్జి విజయ్ కుమార్ అధికారులను కోరారు. గురువారం ఆర్జీఎన్ హ్యూమన్ రైట్స్ %౭% యాంటీ కరప్షన్ అసోసియేషన్ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎపి ఇంచార్జి విజయ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు పరమేష్ లతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం,జాయింట్ కలెక్టర్ నవ్యను కలిసి బాధితుడు కానుగుల రాజారావుకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా,ఓర్వకల్ మండలం,బ్రాహ్మణపల్లి గ్రామంలోని 177/సి సర్వే నెంబర్లలో ఐదు ఎకరాల భూమిని కానుగుల సత్యరాజు కుటుంబ సభ్యులు రెండు తరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు.ఈ నేపథ్యంలో వారసత్వంగా కానుగుల రాజారావు సైతం భూమిలో అనుభవంలో ఉన్నాడు.అయితే ఎపిఐఐసి వారు సర్వే రిపోర్ట్ లో మండల రెవెన్యూ,రెవెన్యూ డివిజన్ అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారం ద్వారా బాధితుడికి అన్యాయం జరిగిందని చెప్పారు.వారి రిపోర్ట్ ఆధారంగా ఎపిఐఐసి వారు ఎలాంటి విచారణ చేపట్టకుండానే బాధితుడు సాగు చేసుకుంటున్న భూమిని స్వాదినం చేసుకునేందుకు ప్రయత్నం జరుగుతుంది అని పేర్కొన్నారు.భూమిలోకి రైతు కానుగుల రాజారావును భూమి సాగుచేయకుండా భయాందోళనకు గురి చేయడం బాధాకరం అని ఆవేదన చెందారు.బాధితుడు కానుగుల రాజారావు న్యాయం కోసం జిల్లా అధికారులు,డివిజన్ మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి అనేక దపాలుగా ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడం సరైందికాదన్నారు. కావున ఇప్పటికైనా బాధితుల సమస్యపై సమగ్ర విచారణ చేపట్టి,ప్రస్తుతం %ఝూ××జ ్గా% కి బాధితులను మానవతా ద ృక్పధం తో 2014-2015 సంవత్సరం భూసర్వేలో జరిగిన అవకతవకలను గుర్తించి, బాధితుడికి తగిన నష్టపరిహారం అందించడంతోపాటు,బాధితుడిని ఎ టువంటి ఇబ్బందులకు గురిచేయకుండా తగిన న్యాయం చేయాలనీ,లేనిపక్షంలో బాధితుడి తరుపున ఓర్వకల్ మండల రైతులను చైతన్యం చేసి ఆర్జియన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తామని వారు తెలిపారు.

## ఘనంగా జరిగిన వినాయకుడి మొదటి పూజ

### జై మాత యూత్ ఆధ్వర్యంలో

### ఘనంగా మొదటి రోజు పూజలు అందుకున్న గణనాథుడు



ఆగస్ట్ 28. పల్లె వెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో జై మాత యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడికి మొదటి రోజు పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి విజయాలు కలిగేలా ఆ విఘ్నేశ్వరుడు ఆశీర్వదించాలని భక్తుల కోరుకున్నారు ఈ కార్యక్రమంలో. ఏనుగు రాజశేఖర్ రెడ్డి, గండిపల్లి సందీప్, దుబ్బల ఆనంద్, మోటపోతుల సుభాష్, బయసు శ్రీకాంత్, కలగొని నవీన్ గౌడ్, కొరకుల జయరాం, కోటాల శేఖర్ గౌడ్ , చిరు అనిల్ రెడ్డి ,బంటి వేణు, ప్రదీప్, రాజు, సురేష్ ,సాయి ,మోహన్, ఎళీళీషి, సాయి రెడ్డి ,సంపత్ ,సతీష్, పవన్, భాను, ప్రకాష్, శ్రీకాంత్, ఫిరంగి సాయి, సంతు, శివ, కలగుని రాజు వంశీ రాజశేఖర్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు



## క్రీయాశీలకంగా రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ



ప్రొద్దుటూరు ఆగస్టు 28 పల్లె వెలుగు రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ గతంలో ఇంటి నెంబర్ 22/160, ఉండేది. ప్రస్తుతం ఈ పార్టీ కార్యాలయం ఇంటి నెంబర్10/280-148-1, రాజేశ్వర కాలనీ ప్రొద్దుటూరు నందు మార్చబడినది. పార్టీ అభ్యర్థి 2009,2914, మరియు 2024 లోక్ సభకు అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది. వే 2 న్యూస్ లో ఈ పార్టీ గురించిరద్దయినదని ప్రచారం జరగగా దానిని విచారించిన తహసిల్దార్ వే టు న్యూస్ వారిని వివరణ కోరగా ఇది పొరపాటున ప్రింట్ అయినదిఅని తెలియజేయడం జరిగింది.తహసిల్దారు వారు రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ 2009,2019,2024 లలో పోటీ చేసి క్రియాశీలకంగా ఉన్నది.ఈ పార్టీ రద్దు అనే విషయాన్ని నేను ఎక్కడా చెప్పలేదు, ప్రస్తావించలేదు ఈ పార్టీకి ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలన్ని కలిగి ఉన్నాయని అన్ని పత్రికల వారికి ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఎరువుల దుఖానాలలో తనిఖీలు



ఆళ్లగడ్డ ఆగష్టు 28, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణం లో పలు ఎరువులదుకాణానాలను గురువారం మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎ డి ఎ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, పట్టణ ఎస్ ఐ నగినా డిప్యూటీ తాసిల్దార్, నర్సిరెడ్డి వీఆర్వో తులసి, తనిఖీలు నిర్వహించారు. దుకాణాల దారుల గోడౌన్ లలో యూరియా నిల్వలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియాను సకాలంలో నిర?యించిన ధరలకే విక్రయించాలన్నారు. స్టాక్ నిలువ ఉంచి అధికధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. రెవిన్యూ శాఖ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## వినాయకుని ప్రతిష్టించిన ప్రాంతాలను పరిశీలించిన పోలీసు అధికారులు.



పల్లె వెలుగు నంద్యాల. వినాయక పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాలు ప్రతిష్టించిన ప్రాంతాలు అన్నిటిని జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పరిశీలించారు. వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు నిబంధనల మేరకు ఎటువంటి జాగ్రత్తలు చేపట్టారు అన్న విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు వారు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ వేడుకలు అందరూ కలిసిమెలిసి చేసుకోవాలని ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఈ వినాయక పండుగను జరుపుకోవాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు.



## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి:

### సీఐ దస్తగిరి బాబు : ఎస్సై చిన్న పీరయ్య :



శిరివెళ్ళ: పల్లె వెలుగు - స్థానిక మండల పరిధిలో శుక్రవారం నాడు జరగబోయే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సందరరేగా, ప్రతి విగ్రహం వెంట వాలంటీర్లు, కమిటీ సభ్యులు ఉండి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలి. నిమజ్జనం సమయంలో రోడ్డుపై ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలి. వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా నిమజ్జనం జరపాలి. నిమజ్జనం ప్రదేశాలలో చిన్న పిల్లలు, వృద్ధులు నీటిలోకి దిగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలి.చీకటి పడేలోపు, అనగా సాయంత్రం 06.00 గంటల లోపు నిమజ్జనం కార్యక్రమం ముగించవలసిందిగా కోరుతున్నాము .అందరూ పోలీసులు తోడ్పాటునిస్తూ, ఈ నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరుగుతుంది కలెక్టర్ చదలవాడ నాగరాణి




భీమవరంచీఫ్ బ్యూరో: ఆగస్టు 28,పల్లెవెలుగు అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయడం జరుగుతుందని, ఇటీవల రద్దు చేసిన పింఛన్ దారులు 30 రోజుల్లోగా అప్పీల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భుగర్ జలాలు, పియం కుసుమ్ పధకానికి భూ సంబంధిత అంశాలు, పింఛన్లు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు వాటి అమలు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కానారేన్స్లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతగల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఫించన్ అందించాలని ఎక్కడైనా అర్హత ఉండి ఫించన్ రాలేదని ఫిర్యాదు వస్తే అందుకు సంబంధిత జిల్లా కలక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ముందుగా పింఛన్లు పంపిణీపై సిఎస్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పెన్షన్ అందేలా చూడాలని కలెక్టర్లుకు స్పష్టం చేశారు. ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా, మండల ప్రత్యేక అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అర్హత గలవారందరికీ తప్పనిసరిగా ఫించన్ అందేలా చూడలాని అర్హత ఉన్నా ఫించన్ రాలేదని మీడియా, సోషల్ మీడియా లేదా మరే ఇతర మార్గాల్లోనైనా ఫిర్యాదులు వస్తే అందుకు ఆయా జిల్లా కలక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎస్ విజయానంద్ పునరుదాటించారు. పెన్షన్ల తనిఖీకి సంబంధించి లక్షా 35 వేల మందికి నోటీసులు జారీ చేసి నెలరోజుల్లోగా ఎంపిడిఓలకు అప్పీళ్ చేసుకోవాలని తెలియజేయాగా వారిలో 88వేల 319 మంది ఎంపిడిఓలకు అప్పీలు చేసుకోగా ఇంకా 23వేల మంది అప్పీలు చేసుకోలేదని నెలరోజుల గడువులోపు అప్పీళ్ళన్నీ పరిష్కరించాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీపై ఎక్కడా నెగిటివ్ ప్రసారం రాకుండా చూసుకోవాలని అర్హతగల వారందరికీ తప్పనిసరిగా ఫెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అంతకు ముందు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భూగర్ జలాల పెంపు,పియం కుసుమ్ ఫధకానికి సంబంధించి భూసంబంధిత అంశాలు,జిల్లా జువనైల్ జస్టిస్ కమిటీలు ఏర్పాటు,యూరియా లభ్యత తదితర అంశాలపై కలక్టర్లతో సిఎస్ సమీక్షించారు. ఈసమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి..రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు...

## పోతాయిపల్లి లో వైభవంగా గణనాథుని పూజలు



శామీర్ పేట్ ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూముకుంట మున్సిపాలిటీ పరిధి పోతాయిపల్లి గ్రామంలో గణనాథుని పూజలు ఘనంగా జరిగాయి. యువకులు విశేష సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పాండాల కిరణ్, గుడికదుల శ్రీకాంత్, గుడికదుల బ్రహ్మచారి, గట్ల బబికాంత్,నైకోతి బాలరాజు, శిరబోయిన మల్లికార్జున్, గట్ల గణేష్, శిరబోయిన పరమేష్, గట్ల హరివర్ధన్, సోను, దేవరత్, గట్ల మనోజ్, మండల శ్రీకారన్, బలమురి దేవందర్ తదితరులు పాల్గొన్నారు. యువకులంతా కలిసి ఈ వేడుకను విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలు అభివృద్ధి

**పేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం**
**పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వబోతున్నాం**
**రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇచ్చాం**
**సాదా బైనమాలో భూమి హక్కులకై దరఖాస్తు చేసుకున్న వారికి భూభారతిలో హక్కులు కల్పిస్తున్నాం**
**భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 28 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో రైతువేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను 50 మందికి అందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, పేదలందరికీ ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇచ్చామని అంతేకాకుండా కుటుంబానికి రేషన్ కార్డు ఉండి కార్డులో పేరు లేని వారికి కూడా బియ్యం వచ్చే విధంగా రేషన్ కార్డులో పేర్లను నమోదు చేసి ఇచ్చామని అంతేకాకుండా పెన్షన్ లబ్ధిదారులకు వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వబోతున్నామని భూభారతిలో సాదా బయినామాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు భూభారతిలో భూమి హక్కును కల్పించి ఇస్తున్నామని ఇలా చెప్పుకుంటూ పోతే పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలందరూ కూడా అభివ ృద్ధి చెందేలా వారికి హక్కును కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని ఈ సందరరేగా అన్నారు అంతేకాకుండా రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టి సర్పంచ్లను గాని ఎంపిటిసి లంగాని జడ్పిటిసి లను గాని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందరరేగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైస్ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, టౌన్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్ ,మండల నాయకులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తాసిల్దార్ ,ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.**



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పల్లె వెలుగు న్యూస్) గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లంబాడి సమాజం ఆచార సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని తరతరాలకు అందించడం అభినందనీయం. తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి సమాజ ప్రముఖులు గోవింద నాయక్, ఇతర పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను హరి గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ములుగు జిల్లాలో రైతన్నలకు యూరియా అందించండి ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.**

మలుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( పల్లె వెలుగు )న్యూస్ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతులకు సకాలంలో యూరియా అందించకుండా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడే పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. అన్నదాతలు రోడ్డెక్కి ఒక్క బస్తా కోసం అరిగోసలు పడాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముందు జాగ్రత్త చర్యగా యూరియా నిలువలను ఉంచకుండా ప్రభుత్వం సాచివేత ధోరణితో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కి రైతుల ఉసురు తగలక మానదని ఈ సందరరేగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆవేదన చెందారు. ఆనాటి రోజులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని అప్పటి కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు కూడా రైతులకు ఎరువులు అందక చెప్పులు లైన్ లో పెట్టి నిల్చునే పరిస్థితి తీసుకు వచ్చిందని అదే పరిస్థితిని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఆలంబిస్తుందని ఈ సందరరేగా లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు.ఒకవైపు మంత్రులు నిస్సిగ్గుగా రాష్ట్రంలో యూరియా కొరతే లేదని ఎక్కడ కూడా రైతులు క్యు లైన్లో నిలబడట్లేదని చెప్తున్నారు ప్రతిరోజు రాష్ట్రంలో ములుగు జిల్లాలో రైతులు అనేక చోట్ల ఎరువు ల షాపుల ముందు సహకార సంఘాల ముందు బారులు తిరి ఎన్నో తిప్పల పడుతూ లైన్లలో నిలబడుతుంటే మంత్రులకు ఈ ప్రభుత్వానికి కనపడట్లేదా అని ఈ సందరరేగా లక్ష్మణ్ బాబు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా దేశంలోనే పేరు తెచ్చుకుందని రాష్ట్రంలో యూరియా నిలువలను ఉంచి రైతులను రారాజులుగా చేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వం అని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట యమకింకరులాగా తయారయ్యారని లక్ష్మణ్ బాబు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్నం పెట్టే రైతులకు యూరియా సకాలంలో అందించాలని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. ఒకవైపు అకాల వర్షంతో రైతులు నష్టపోతుంటే మరొకవైపు యూరియా నిల్వలు అందక పంటలు సైతం పండని పరిస్థితి ఎదురవుతుంది అకాలవర్షాలు పడి రైతులు నష్టపోయిన కూడా నష్టపరిహారం చెల్లించలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతుబంధు 24 గంటల కరెంటు ని యూరియా అందించలేని పరిస్థితికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి రైతులకు సకాలంలో యూరియా అందించి న్యాయం చేయాలని లేకుంటే రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని ఈ సందరరేగా కాకులమర్రిలక్ష్మణ్ బాబు హెచ్చరించారు.



## అకాలవర్షాల కారణంగా తెగిపోయిన రోడ్లను,కల్వర్ట్ లను పరిశీలన చేసిన బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు-బైరెడ్డిభగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్.

**అకాల వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**శిథిలావస్తలో ఉన్న ఇండ్లల్లో ప్రజలు ఉండకూడదు.**
**రైతులు కూడా ఆందోళన పడకండి పంటనష్టపోయిన రైతులకు కూడా న్యాయం జరిగేవిధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.**



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( పల్లె వెలుగు)న్యూస్ ఇటీవలకురుస్తున్న అకాలవర్షాల కారణంగా తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివ ృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైదాకుల అశోక్ సూచనలమేరకు, వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పలు గ్రామాలైన నారాయణపూర్,పెద్దాపూర్,గుర్రంపేట గ్రామాలలో కొట్టుకుపోయిన రోడ్లు మరియు కల్వర్టులను పరిశీలన చేయటం జరిగింది.అలాగే,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తగు జాగ్రత్తలు సూచించాలన్నారు.అలాగే,మండలంలోని ప్రతి గ్రామాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,కూలిపోయిన ఇండ్ల నుంచి ప్రజలను కాపాడుకోవాలి.పంటనష్టం జరిగిన రైతులు కూడా ఆందోళన చెందకండి.ఇట్టి విషయాన్ని అధికారుల ద ృష్టికి మరియు మంత్రి సీతక్క ద ృష్టికి తీసుకెళ్తామని అన్నారు మేము ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ,ప్రజలకు సేవలను అందజేస్తామని సూచించారు.



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,వసతులు అందించేలా అధికారులు శ్రద్ధ వహించాలి ఎమ్మెల్యే జిఎస్ఆర్

**మహాత్మా జ్యోతి బా పూలే బాలికల వసతి గ ృహాన్ని తనిఖీ**



భూపాలపల్లి ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి: విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,మెరుగైన వసతులు, విద్యా అందించేలా అధికారులు మరింత శ్రద్ధ వహించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్తో కలిసి రేగొండ మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల వసతి గ ృహాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందరరేగా వంటశాల, స్టోర్ రూమ్, కూరగాయల నిల్వలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందరరేగాఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం హాస్టళ్లలో మంచి వసతులు, నాణ్యమైన భోజనం కల్పించడం కోసం ప్రభుత్వం మెనూ, డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో రాజీ పడబోమని, వారి సంక్షేమం, విద్యాభివ ృద్ధి అత్యంత అవసరమని, అధికారులు ఈ అంశంలో నిర్లక్ష్యం చూపకూడదని పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు.

కేసముద్రం, ఆగస్ట్ 28 పల్లె వెలుగు కేసముద్రం మండలం కల్వల గ్రామం లోని శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వినాయక విగ్రహ ప్రతిష్టాపన చేసి కమిటి ఆధ్వర్యంలో సభ్యులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వల గ్రామంలో శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వినాయకుడికి ప్రత్యేక గుర్తింపు కలిగి ప్రతి సంవత్సరం గ్రామంలో లడ్డూ వేలం ప్రథమ స్థానంలో నిలవడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ సంవత్సరం విగ్రహ దాత మరాటి లక్ష్మీనరసమ్మ, రామగిరి శోభ రమేష్, వారి కుటుంబ సభ్యులు, లడ్డు దాత మడత అమ ృతమ్మ యాదగిరి దంపతులు, వారి కుటుంబ సభ్యులకు కమిటి తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.



# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుంది





**- భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్న ఎమ్మెల్యే..**

**- దేశంలో సన్నం బియ్యం ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిది..**

**- భూపాలపల్లి లో రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే..**

**భూపాలపల్లిఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం నియోజకవర్గంలోని భూపాలపల్లి, గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలల్లో ఆయా మండలాల ఎమ్మార్వో ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రేగొండ మండలంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 296 మంది కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.2,96,34,336 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆయా మండలాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది యువతులు సుఖసంతోషాలతో కొత్త జీవితాన్ని ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ అర్హులైన వారందరికీ సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. పేద, నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ కాళ్ల చెప్పులరిగేలా తిరిగి అలిసిపోయారే, తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఉన్న రేషన్ కార్డులలో వారి కుటుంబ సభ్యులను జత చేయడం జరిగిందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే..**

**- వంటగదిలో ఆహార పదార్థాలను రుచి చూసిన ఎమ్మెల్యే..**




**భూపాలపల్లి ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం ఉదయం మంజూరునగర్ లోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గదిలో విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాలను మీడియా మిత్రులతో కలిసి టేస్ట్ చూశారు. అనంతరం ఎమ్మెల్యే అన్ని తరగతి గదులను కలియ తిరుగుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా పలువురు విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. తరగతి గదుల్లో కూర్చోడానికి బెంచీలు కావాలని పలువురు విద్యార్థులు అడిగారు. అదేవిధంగా, తరగతి గదులకు కిటికీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు తరగతి గదుల్లోకి వస్తుందని పలువురు విద్యార్థులు తెలిపారు. సీసీ రోడ్లు, బాత్రూమ్స్, డార్మెటరీ, డ్రైనేజీ, తరగతి గదిలోకి పాములు రావడం తదితర సమస్యలను విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను అట్టి సమస్యలను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద న్నారు. అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలం లోని యూరియా కొరతను తీర్చాలని తాసిల్దార్ గారికి వినతి పత్రం



**వెల్దండ ఆగస్టు 28 పల్లె వెలుగు దినపత్రిక** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సరిపడయూరియాఅందించిన,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది.అవి రైతుల వరకు పూర్తిగా చేరడం లేదు. అరకొరగా అక్కడక్కడ అందిన నామ మాత్రంగా రెండు మూడు భస్తాలు ఇచ్చి, యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్ లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ కొందరు ట్రేడర్లు లాభాలను ఆర్జిస్తున్నారని రైతులు చెప్పుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్త శుద్ధి ఉంటే వెంటనే యూరియా సరఫరా అందించి, బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలు చేయకుండా నివారించాలనీ, మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినా బిజెపి శ్రేణులు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదగిరి సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి పెద్దాపూర్ బూత్ అధ్యక్షుడు రామ్ రెడ్డి కోట్ర బూతు అధ్యక్షుడు బూత్కూరి పరమేష్ రాష్ట్ర ఆచరన్నా మిత్ర మండలి అధ్యక్షుడు మట్ట పరమేష్ గౌడ్ మండల నాయకులు మట్ట విష? గౌడ్ జంగయ్య యాదవ్ జూలూరి బాలస్వామి,పబ్బు చక్రవర్తి, దుగ్గా యాదయ్య కొమ్మగోని సుబ్బయ్య గౌడ్, మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ సభా సమరం ముహూర్తం రెడీ..!

**పల్లె వెలుగు న్యూస్** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం పెట్టారు. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ప్రారంభించాలని నిర?యించారు. ఈ మేరకు తాజాగా స్పీకర్ ప్రసాదరావు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలను చర్చించాలనే విషయంపై సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించి నిర?యం తీసుకుంటామని తెలిపారు. దీనికి అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.

**సమరం ఖాయం!** వర్షాకాల సమావేశాల విషయానికి వస్తే అధికార పక్షం, విపక్షం బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తప్పదని స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పినాకి చంద్రఘోష్ ఇచ్చిన నివేదికను సభలో ప్రవేశపెట్టి దీనిపై చర్చించి మాజీ సీఎం కేసీఆర్ పాలన బాగోతాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారు. దీనిపై ఖచ్చితంగా బీఆర్ఎస్ అడ్డుతగలడంతోపాటు ఇటీవలి పరిణామాలను కూడా ప్రస్తావించనుంది. దీంతో సభ వాడివేడి చర్చలకు వేదిక కానుంది. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సారైనా సభకు వస్తారా, రారా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. గతంలో ఒక్కసారి మాత్రమే ఆయన సభకు వచ్చారు. అది కూడా బడ్జెట్ సమావేశాల సమయంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఆ తర్వాత ఈ 20 నెలల కాలంలో ఒక్కసారి కూడా సభకు రాలేదు. అనేకసార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా స్పీకర్ ప్రసాదరావులు వ్యక్తిగతంగా కూడా కేసీఆర్ రావాలని విన్నవించారు. అంతేకాక బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సవాళ్లు విసిరారు. ఈ నేపథ్యంలో ఈ దఫా కేసీఆర్ వస్తారా, రారా అనేది చూడాలి. మరోవైపు బీఆర్ఎస్ కూడా తమ పార్టీ తరఫున విజయం సాధించి కాంగ్రెస్‌లో చేరిపోయిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలన్న పట్టుదలతో ఉంది. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా స్పీకర్‌కు గడువు విధించింది. ఈ క్రమంలో ఆయన ఇప్పటి వరకు ఎలాంటి నిర?యం తీసుకోలేదు. ఈ పరిణామాల క్రమంలో మరోసారి ఈ విషయాన్ని బీఆర్ఎస్ సభలో లేవనెత్తడం ఖాయమని తెలుస్తోంది. తద్వారా ఇరుపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉంది. అదేవిధంగా హైడ్రా, హైదరాబాద్‌లో జరుగుతున్న హత్యలు, దొంగతనాలు వంటి అంశాలు కూడా బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారనున్నాయి.



## వృద్ధాప్య వితంతు పింఛన్లకై కదం తొక్కిన లబ్ధిదారులు

**భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వితంతు కొత్తగా పింఛన్దారులు పింఛన్లు మంజూరుచేయాలని భారీ ఎత్తున సుమారు 1000 తో ర్యాలీ జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజుఆచారి**




**తలకొండపల్లి ఆగస్టు28 పల్లె వెలుగు దినపత్రిక** తలకొండపల్లిమండలంలోని 32 గ్రామపంచాయతీ లబ్ధిదారుల ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా వస్తున్న పింఛన్లు 6 గ్యారెంటీ లు అమలు చేయడం లేదని అదేవిధంగా తలకొండపల్లి మండలంలో 6.7 సర్వే నంబర్ల లో 35 ఏండ్లుగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఇల్లు కట్టుకోవడానికి ప్లాట్లు చూపించడం లేదని ఆచారి గారు ఆగ్రహం వ్యక్తంచేయడం జరిగింది గతంలో మూడుసార్లు నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన జయపాల్ యాదవ్ కిష్ట రెడ్డి వంశీధర్ రెడ్డిఇప్పుడున్న ఎమ్మెల్యే కాశిరెడ్డి నాని రెడ్డి గారు రెండు సంవత్సరాలు కావస్తున్న సమస్య తీరడం లేదని ఆగ్రహం వ్యక్త చేయడం జరిగింది వచ్చే నెల లోపల పింఛన్లు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే సిఎం గారు ఇల్లుముట్టడిస్తామని చేపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి గౌడ్ జిల్లా నాయకులు పాండు ప్రసాద్ బక్కి కుమార్ నిలకంఠ పాండు హేమ రాజు శ్రీనివస్ రెడ్డి శేఖర్ రెడీ అనిల్ గోరటి నరసింహా దండు శ్రీను శేఖర్ రెడ్డి సుదర్శన్ హరికంత్ డి కుమార్ శ్రీనివాస్ చారి యదగిరి రాజు శ్రీశాలం యాదవ్ వెంకటేష్ బాలకృష? రాష్ట్రా జిల్లా మండల బూత్ అద్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు వివిడ గ్రామల లబ్ధి దారులు ప్రజాలు కార్యకర్తలు 1000 మంది కార్యకర్తలు కార్యకర్తలు వాటి అభిమా నం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు 28 పల్లె వెలుగు దినపత్రిక** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెల్జాల్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ముజీబూర్ రహమాన్ గారికి మంజూరు చేసిన సీఎం సహాయనిధి, 40500-00 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి గారు స్థానిక నాయకుల తో కలిసి అందజేశారుఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారులిఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు,ఎం. ఏ.అజీజ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష?య్య గౌడ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్ నాయకులు చింతకాయల లక్ష్మణ్ పులిజాల విష? తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరికాదు

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి




**భూపాలపల్లి ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి:** అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన విధానం కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. గణపురం మండల కేంద్రంలో వారసంత దగ్గర గత ప్రభుత్వం నిర్మించిన మా ఊరు సంత మరియు పబ్లిక్ టాయిలెట్స్ సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టినారు నేడు ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తేదార్ జెసిబి సహాయంతో వాటిని ధ్వంసం చేయగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ని ఆపి హెచ్చరించడం జరిగింది . ఇలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన గుత్తేదారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే దురుద్దేశంతో వీటిని ధ్వంసం చేయడం సరైన విధానం, స్థానిక మండల వాసిగా అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుందని కానీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, నాయకులు ఎల్లబోయిన భద్రయ్య, మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, సింహాచలం, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మొరంచపల్లి వాగు వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రతినిధి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భూపాలపల్లి మండలం మొరంపల్లి గ్రామ శివారులోని మొరంచపల్లి వాగు వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తోంది. కాగా గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నేతలతో కలిసి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వాగులు, వంకలు వరద నీటితో పొంగిపొర్లడంతో నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను అంచనా వేసి, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సహాయ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. వరదల కారణంగా ఎవరికీ ఇబ్బంది కలగకుండా, ఎక్కడైనా ప్రమాద పరిస్థితులు ఏర్పడితే అక్కడ వెంటనే స్పందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.





# వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 28, పల్లె వెలుగు:** వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల ద ృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్.ఐ. శిరీషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితులు ఏర్పడనున్న ద ృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో క ృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డి.ఈ., ఎ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల వ ృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 28, పల్లె వెలుగు** బెల్లంపల్లి నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, %శ్రీ%ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యు లు గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ... .ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉండి అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలు, నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్లవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని, కరెంటు స్తంభాలు, వైర్లను తాకవద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు. చిన్న పిల్లలను ఇంటి బయటకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కోరారు.

# రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం

## 30వ తేదీన భద్రాచలం ఎమ్మెల్యేతో చర్చలు.





**వెంకటాపురం నూగూరు ఆగస్టు 28 ( పల్లె వెలుగు)** వెంకటాపురం చర్ల ప్రధాన రహదారి అధ్వాన స్థితిలో ఉన్నదని ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఉన్న రోడ్ల సమస్యలపై ఆందోళన, పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని, అఖిలపక్షం సమావేశం తీర్మానించింది. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేల్పూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన, జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, రోడ్ల సమస్యపై ఎమ్మెల్యేతో పాటు, జిల్లా మంత్రి సీతక్కతో పలుదఫాలు చర్చలు జరిపామని, రోడ్ల అధ్వాన్నస్థితి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న, సమస్యలు, రవాణా, బస్సు సౌకర్యాలపై ఉన్నత అధికారుల దృష్టికి పలుసార్లు తమ పార్టీ నాయకత్వం తీసుకువెళ్లిందని, అఖిలపక్షంతో తాము కూడా సమస్య పరిష్కారం కొరకు క ృషి చేస్తామని, హామీ ఇచ్చారు. ఈనెల 30న భద్రాచలం ఎమ్మెల్యే తో అఖిలపక్ష నాయకులతో చర్చలు జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.బి.ఆర్.ఎస్.మండల అధ్యక్షులు గంపా రాంబాబు మాట్లాడుతూ, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు, జిల్లా ఉన్నతాధికారులను కలిసి మెమోరాండాలు అందజేయాలని, తదుపరి ప్రభుత్వం స్పందించే దాన్ని బట్టి రోడ్ల సమస్యలపై కార్యాచరణ చేపట్టాలని అన్నారు. తెలుగుదేశం మండల అధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మణరావు మాట్లాడుతూ, రోడ్ల సమస్యపై ఇప్పటికే ఆందోళన పోరాటాలు చేయడం ఆలస్యమైందని, మండల ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న రహదారి సమస్యపై త్వరగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని దానికి తమ పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు.

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు** మాట్లాడుతూ రోడ్ల సమస్యపై నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, మండల బంద్ కు, మండలంలోని ప్రజలందరూ సహకారంతో విజయవంతమైనని, భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు కలుపు కొని రహదారి సమస్య పరిష్కారానికై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.హాజరైన రాజకీయ పార్టీల నాయకులందరూ తమ, తమ అభిప్రాయాలు వెల్లడించారని తెలిపారు.30వ తేదీన ఎమ్మెల్యేతో అఖిలపక్షం నాయకులు చర్చించి, భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని, రోడ్ల సమస్యల పరిష్కారానికి పోరాటంలో కలిసివచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని పోతామని, ఈ పోరాటాలకు ఆందోళనకు మండల ప్రజానీకం అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ గార్లపాటి రవి,బిఆర్ఎస్ నాయకులు దర్రా దామోదర్, ముడుంబ శీను, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాభి, సిపిఎం నాయకులు కుమ్మరి శీను, కట్ల నరసింహ చారి, చిట్టెం ఆదినారాయణ, కొగిల మాణిక్యం, మార్కెట్ కమిటీ సభ్యులు యాలం సాయి తదితరులు అఖిలపక్ష కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత :- కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 28 పల్లె వెలుగు దినపత్రిక** యూరియా కొరతపై తెలంగాణ రైతాంగం నిజానిజాలను, వాస్తవాలను గమనిస్తోంది,రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు.దేశ అవసరాలకు సరిపడా ఉత్పత్తి, దిగుమతులు లేకపోవడంతోనే యూరియా కొరత నెలకొంది, కేంద్ర ప్రభుత్వం తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడటం సరికాదు, రైతుల యూరియా కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను మరిచి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తుంది.. యూరియా కొరతపై తెలంగాణ రైతాంగం నిజానిజాలను, వాస్తవాలను గమనిస్తోంది, ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయాల్సిన యూరియా 9.8 లక్షల మెట్రిక్ టన్నులు కాగా.. ఈ ఆగస్టు నెలాఖరుకు 8.3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి వుంది. కానీ ఇప్పటివరకు కేవలం 5.72 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు.

## తేనెటీగల పెంపకానికి మహానంది మండలం ఎంపిక

**మహానంది ఆగస్టు 28 పల్లె వెలుగు**- మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు మహానంది మండలాన్ని తేనెటీగల పెంపకానికి ఎంపిక చేసినట్లు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుక్కాపురం మహిళా సమాఖ్య భవనంలో ఏపీఓ తిరుపాల్ రెడ్డి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అరటి, పసుపు, మొక్కజొన్న పంటల సాగులో తేనె ఉత్పత్తి ఎక్కువగా సాధ్యమని పీడీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సురేష్ కుమార్,సీసీలు తేనెటీగల పెంపకం దారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధావత్ పవన్ కళ్యాణ్ నియామకం.

**కేసముద్రం, ఆగస్ట్ 28( పల్లె వెలుగు:** మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి సబ్ స్టేషన్ కాలనీ తండాకు చెందిన బాధావత్ పవన్ కళ్యాణ్ నియామకమయ్యారు. గురువారం డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ లు నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు క ృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలకు గ్రామస్థాయిలో విస్త ృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాధావత్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన నియామకానికి క ృషి చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ కి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గార్లపాటి సాయి తేజ లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి నాయకత్వంలో శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతం కోసం క ృషి చేస్తానని తెలిపారు.

# గోదావరి పరివాహకప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి.





**- వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకుఅందుబాటులో ఉండాలి.**

**- లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలి.**

**- నీటి ప్రవాహానికి కొట్టుక పోయిన బ్రిడ్జిల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి.**

**- ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపడుతున్నాం.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 28(పల్లె వెలుగు )** జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం గోవిందరావు పేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.

అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం జాతీయ రహదారి 163 జలగలంచ వద్ద వరద ప్రవాహాన్ని, మొండియాల తోగు వద్ద రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న జాతీయ రహదారి 163 ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరినది వరదతో అదేవిధంగా జంపన్నవాగు వరదప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, గతంలో జరిగిన సంఘటనలను ద ృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్రఎలక్ట్రిక్ గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ %--% అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి. చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు, వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ( ఈ డి డి %--% ఎక్స్పెక్టెడ్ డేట్ %శీ%ఆ% డెలివరీ) నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు . గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు .మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాల్సి ఉన్నారు. పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని %=మొ ఒ% మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం డి ఈ కుమార స్వామి, తహసిల్దార్ స ృజన కుమార్, సురేష్ బాబు, ఎంపి డి ఓ మమత, సుమనవాణి, ఎంపి ఓ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా అల్లి అశోక్ ఎన్నిక.

**కేసముద్రం, ఆగస్ట్ 28 పల్లె వెలుగు):**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ను గురువారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా అల్లి అశోక్, ఉపాధ్యక్షునిగా ధరావత్ భీమా నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు వీరన్న, కోశాధికారిగా జంగం వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా చిర్రబోయిన యాకన్న, కార్యవర్గ సభ్యులుగా దశరథం, శ్రీనివాస్, నాగరాజు, యాదవ్ కుమార్, రాంబాబు, వై రాజు, శివాజీ, రాజు, ఎస్ అశోక్, ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అల్లి అశోక్ మాట్లాడుతూ లారీ ఓనర్స్ సంక్షేమం కోసం క ృషి చేస్తానన్నారు.

## యాసంగి పంట కోసం నష్టం పరిహారం చెల్లించాలి.

### తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన నారాయణపురం రైతులు.

**కేసముద్రం, ఆగస్ట్ 28( పల్లె వెలుగు:** 2025 సంవత్సరంలో యాసంగి వరి పంట నష్టపరిహారాన్ని అందించాలని కోరుతూ గురువారం మరి నారాయణపురం గ్రామ రైతులు తహశీల్దార్ వివేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నారాయణపురం గ్రామ రైతులు 2025 సంవత్సరంలో యాసంగి వరి వడగండ్ల వానకు చేతికి అందకుండ మొత్తం వంద శాతం నేల రాలిపోయింది. ప్రభుత్వ ఆదేశాలతో వరి పంటను వ్యవసాయ అధికారులు వచ్చి అంచనా వేశారని, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మురళీనాయక్ సైతం పంటను పరిశీలించి తగిన న్యాయం చేసే విధంగా అధికారులను ఆదేశించారని రైతులు తెలిపారు. కానీ నేటి వరకు ఉమ్మడి నారాయణపురం గ్రామ రైతులందరికి వరిపంట నష్టం ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా రాలేదు. కావున యాసంగి వరిపంట నష్టపరిహారం క్రింద ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ఇప్పగలరని దయామయులైన తమరిని వేడుకుంటున్నాము. అదేవిధంగా ప్రభుత్వం పటిష్టంగా తీసుకుంటున్న రైతు ఎకీకేణమాఫీ పథకం అందరికి వర్తించేలా చేయాలని కోరారు.

## గణేష్ నిమజ్జనాలకు చెరువులను పరిశీలించిన అధికారులు.

**కేసముద్రం, ఆగస్ట్ 28 పల్లె వెలుగు** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనాలకు ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లోని చెరువులను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం వివేక్, ఇనుగుర్తి తహశీల్దార్, ఎంపీడీఓ హరి ప్రసాద్, ఎస్ఐ మురళీధర్ రాజ్ లతో వెంకటగిరి, కేసముద్రం, ఇనుగుర్తి చెరువులను సందర్శించారు. నిమజ్జనాలకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com